Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD Dn.

సంపుటి 9 : సంచిక 182
పేజీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : బుధవారం
11-7-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

హైద్రాబాదు జిల్లాకలెక్టరుగారి ఆజ్ఞతో
హర్రాజు
రాబడి వస్తు రాబట్టుటకై నిజాంపాలోర్డ్సునగల రెండం తస్తుల బంగ్లా 3 బుడిగెలు 5-3-1057 నుండి 1059 వరకు గల రాజకమల్ హోటల్ ప్రక్కన దీనికి రాయి 420 రూ. వచ్చు చున్నవి. వ్యాపార కేంద్రము, కజ్జాయుక్తం 1956 జూలై 23 వ తేది సోమవారము ఉ॥ 10 గం॥ ధర నిర్ణయము లేక హర్రాజు చేయబడును.
మేజస్టిక్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనర్స్, నిజాంపాలోర్డ్

పాక్ సైనికీకరణకు 30 మిలియన్ డాలర్ల అమెరికన్ స్కీము



శ్రీ గెంట్యాల నారాయణ రావుగారు

దైవభక్తి: దాతృత్వం

ఖమ్మం కాలేజికి లక్ష విరాళమిచ్చిన దాత

ఖమ్మం, జూలై 10

దైవభక్తికూడ ఒక్కొక్క సమయములో దైవభక్తులను దాతృత్వానికి పురికొల్పుతుందనుటకు ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలోని తక్కెళ్ళపాడు గ్రామవాసియైన శ్రీ గెంట్యాల నారాయణరావుగారు ఖమ్మం కాలేజీ స్థాపనకు విరాళంగా యిచ్చిన లక్ష రూపాయల మే విత్యక్ష నిదర్శనం భద్రాచల రామాలయంలో దేవుని జవాహిరికి సంబంధించిన పచ్చల పతకం అమ్మబడుతుందనే ఇటీవల వెల్వడిన ఒక వార్తను శ్రీ గెంట్యాల నారాయణరావు భరించలేకపోయారు. ఆవార్త కలిగించిన బాధను సహింపలేక వెంటనే శ్రీ గెంట్యాల నారాయణరావు ఖమ్మంజిల్లా కలెక్టరును, ఖమ్మం కళాశాల సంఘపు సభ్యులను కలిసికొని శ్రీ రామదండ్రుని పచ్చల పతకాన్ని కాలేజీ సంస్థాపన కొరకు విక్రయించ వలదని, తానందుకు లక్ష రూపాయలను విరాళంగా ఇవ్వనిశ్చయించుకున్నానని విశదీకరించారు-

పచ్చల పతకం అమ్మకం వార్త నిరాధారమైనదని తదుపరి పత్రికలలో ప్రకటితమైనది.

శ్రీ గెంట్యాల నారాయణరావు 30 వేల డబ్బును ఒకే ముక్తగా ఇచ్చారు. ఇక మిగతా ధనాన్ని కిస్తుల వారీగా చెల్లిస్తానని వాగ్దానం చేశారు. నిరాధార వార్తపై ఉద్యుద్ధమయిన ఉత్సాహంతో ఆవేదనతో అదాత మనస్సులో జనించిన నిరక్షరాస్యతా నిర్మూలనా సంకల్పం బలీయంగా ఉండడం హర్షింపదగినది.

రాష్ట్రోన్నతాధికారుల భవిష్యత్ కేటాయింపులు

ఆంధ్ర ఛీఫ్ సెక్రటరీచే తాత్కాలిక జాబితా పరిశీలన

హైదరాబాద్, జూలై 10

హైద్రాబాదు రాష్ట్రంలోని ఈ దినమన ఉదాహరింపబడిన ఉన్నతాధికారులు, సీనియర్ ఐ-ఏ-యస్-ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ లో ఉంచబడతారని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

వారి పేర్లు:-శ్రీయుతులు జహీర్ అహమద్ (సీనియర్ రెవెన్యూబోర్డు సభ్యుడు), నజఫ్ అలీఖాన్ (లోకల్ గవర్నమెంటు శాఖాధికారి), దామోదర్ రెడ్డి, ఆర్థిక శాఖా కార్యదర్శి), నవిల్ గ్రామీ (ప్రస్తుతం కేంద్రంలో పనిచేస్తున్నారు), యల్-యస్-గుప్తా, (పబ్లిక్ వర్క్సుశాఖా కార్యదర్శి), రామ్‌లాల్ (గృహశాఖాధికారి), బాబేశ్వరరావు ఎక్సైజు కమీషనర్), సయ్యద్ అలీ(కలెక్టర్), అస్కర్ హుసేన్ (డైరెక్టర్ ప్రభుత్వ ప్రచురణశాఖ), బి- రామచంద్రరావు (రెవెన్యూబోర్డు సభ్యుడు), మేజర్ గురుస్వామి (కమ్యూనిటీ ప్రాజెక్టు డైరెక్టర్), శివకుమార్ లాల్ (పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్), జి- రంగస్వామి అయ్యంగార్(పోలీసు కమీషనర్), డా॥ యల్-డి. ఖత్రి (డైరెక్టర్ వైద్యశాఖ), బిసోద్, యువరాజు, (సమాచారశాఖ డైరెక్టర్).

మహారాష్ట్రకు

శ్రీయుతులు గులామ్ హైదర్ (రెవెన్యూ బోర్డు సభ్యుడు), అబ్దుల్లా రెవెన్యూకార్యదర్శి), యస్-వి-యల్-రత్నమ్ (కలెక్టర్), సేతుమాధవరావు పగడి (విద్యాశాఖ కార్యదర్శి), ఖురోడ్డీన్ (కలెక్టర్), చంద్రకాంతరావు గోడ్సే (న్యాయశాఖ కార్యదర్శి), ముండ్‌కర్ (డి-ఐ-జి, సి-ఐ-డి), గారలు మహారాష్ట్రకు కేటాయించబడినారు.

మైసూరుకు

శ్రీయుతులు అబిద్ అలీ (కార్యదర్శి), నగేంద్ర బహద్దర్ (రెవెన్యూ బోర్డుసభ్యుడు), ముజీదుల్లా(డి-ఐ-జి), థోంట్ (డి-ఐ-జి) డా॥ కాయస్-కెట్టి (ఎక్సైజుశాఖ డైరెక్టర్), గారలు మైసూరు రాష్ట్రానికి కేటాయించబడినారు- పైజాబితా కేంద్ర ప్రభుత్వానికి పంపి సంప్రదించిన అనంతరం ఆగస్టు మాసాంతానికి ఆమోదించబడుతుందట.

ఆంధ్రరాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీపి.పుల్లారెడ్డి రాష్ట్రాలపునర్నిర్మాణ శాఖాధిపతి శ్రీ ఆర్- ప్రసాదు గారలు నేడు కర్నూలునుండి ఇక్కడికివచ్చి తత్సంబంధ అధికారులతో ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించబడిన ఉద్యోగుల జాబితాను పరిశీలించి యీ రాత్రి కర్నూలు వెళ్ళారు- కేటాయించబడిన ఐ- ఏ- యస్- ఉద్యోగులను ఏయే శాఖలకు నియమించేది వీరు నిర్ణయించుకుంటారు.

హైద్రాబాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పి-వి-ఆర్- రావు లేపు బొంబాయికి వెళ్ళి రాష్ట్రాలపునర్నిర్మాణ సందర్భాలో కేటాయించబడిన ఉద్యోగుల జాబితాను బొంబాయి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయగలరు. ఈ సమావేశంలోనే రాష్ట్ర మహారాష్ట్ర మంత్రులుకూడా రాత్రి బయలుదేరి బొంబాయి వెళ్ళారు.

ఓవర్‌లోడ్ బస్సులో ఎక్కే ప్రయాణీకునికి రు. 20 జరిమానా

మధ్యప్రదేశ్‌లో కొత్త శాసనం

నాగపూర్, జూలై 10

ఇకమీదట మధ్య ప్రదేశ్ లో బస్సులందు ఓవర్‌లోడ్ పరిస్థితిలో తెలిసిఉండికూడా ఎక్కే ప్రయాణీకులకు రు.20 వరకు జరిమానా విధింపబడగల శాసనం తయారవుతున్నది. ఇన్నాళ్ళూ ఓవర్‌లోడ్ బస్సు నడపడంవలన డ్రయివరు, కండక్టర్ లే దోషులయ్యేవారు. ఇప్పుడా పరిస్థితికి ప్రయాణీకునికూడా దోషిగా ఈశాసనం శిక్షింపగలదు.

ప్రయాణీకులలో ఉండే మరికొన్ని ప్రవర్తనలనుకూడ నరికట్టేందుకు ఈశాసనం ఉద్దేశింపబడుతున్నది.

ఈడెన్, లాయిడ్ రష్యా పర్యటన

1957 మే 5 న ప్రయాణం

లండన్, జూలై 10

బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్, విదేశాంగశాఖ కార్యదర్శి సెల్విన్ లాయిడ్ లు సోవియట్ యూనియన్ అధికార పర్యటనకుగాను 1957 మే 5 వ తేదీన బయలు దేరగలరని ఈవేళ హౌస్ ఆఫ్ కామన్స్ సభలో ఈడెన్ ప్రకటించాడు.

వీరు రష్యాలో 10 దినాలు పర్యటిస్తారట.

బ్రిటన్‌కు ఇదివరలో రష్యన్ నాయకులు పర్యటనకువచ్చిన సందర్భంలోనే బ్రిటన్ నాయకులు రష్యా పర్యటనా విషయం నిర్ణయింపబడినది- ఈ రష్యా పర్యటనలో తాను లండన్ దర్బులను రష్యానాయకులతో మాస్కోలో కొనసాగిస్తానని ఈడెన్ నేడన్నాడు.

వీరు రష్యాలోని యితర భాగాలన్నీ కూడా పర్యటిస్తారట.

(యు-పి-ఐ)

నెహ్రూకు ఐరిష్ డాక్టరేట్ బిరుదు

డబ్లిన్, జూలై 10

ఐర్లెండ్ నేషనల్ యూనివర్శిటీ సెనేటునుండి ఈవేళ భారతప్రధాని నెహ్రూ డాక్టరాఫ్ లాస్ గౌరవ బిరుద పట్టాన్ని స్వీకరించారు. ఈ స్నాతకోత్సవానికి యూనివర్శిటీ ఛాన్సిలర్ మాజీ ప్రధాని డీ వెలరా అధ్యక్షత వహించారు.

కరాచీలోని అమెరికా రాయబార కార్యాలయ ప్రకటన

బహుశా నిక్సన్-మీర్జా సమాలోచనల ఫలితం

కరాచీ, జూలై 10

పాకిస్థాన్‌కు 30 మిలియన్ డాలర్ల మిలటరీ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టుతూ అమెరికా ప్రభుత్వం పాకిస్థాన్‌లోని అమెరికన్ రాయబార కార్యాలయంద్వారా నేడుతన నిర్ణయాన్ని ప్రకటించింది.

అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ కరాచీకి నిన్న వచ్చిన సందర్భంగా నేడీప్రకటన వెల్వడినట్లు తెలుస్తున్నది.

నిన్న నిక్సన్ పాకిస్థాన్ అధ్యక్షుడు జనరల్ ఇస్కందర్ మీర్జాతో రెండు గంటలపాటు చర్చించాడు- తాను చర్చించిన విషయాలలో సైనిక కార్యక్రమం కూడా ఉన్నదని నిక్సన్ తర్వాత విలేఖరుల గోష్ఠిలో వర్ణించింది ఉన్నాడు.

పాకిస్థాన్ కోసం నేడు అమెరికా చేపట్టిన 30 మిలియన్ డాలర్ సైనిక కార్యక్రమం మరోరెండు నెలలలో ప్రారంభ మవుతుంది.

మెనర్స్ ఓవర్ ఫారమ్స్ పర్తు అండ్ రైట్ అను ఒక అమెరికన్ సంస్థ త్వరలో పాకిస్థాన్‌లో ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్ట నున్నదని కూడా ప్రకటింపబడింది. రెండేళ్ళలో ఈ సంస్థ తన కార్యక్రమాన్ని పూర్తి కావింప గలదు. ఈసంస్థ యీ రెండేళ్ళ వ్యవధిలో దాదాపు పన్నెండువేల పాకిస్థానీయులను ఉద్యోగులుగా పెట్టుకోగలదట కూడా.

ఈ సంస్థద్వారా కరాచీ, పెషావర్, చిరూలా మీరాజ్ రాయాలు అభివృద్ధి చేయబడగలవని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి. ఒక మందుగుండు సామగ్రి డిపో నిర్మించడంకూడా జరుగగలదని తెలుస్తున్నది. ఈ డిపో వచ్చేసు పాకిస్తాన్‌లో నిర్మింపబడవచ్చునట.

ఈ సైనిక నిర్మాణ కార్యక్రమం కూడా అమెరికా నిధులచేత నిర్వహింపబడుతున్నప్పటికీ పాకిస్తాన్‌లో అమెరికా స్థావరాలు మాత్రం నిర్మాణం కావని రాయబార కార్యాలయం పత్రికా ప్రకటనలో ఉంది.

(యు-పి-ఐ)

అధ్యక్షపదవికి మళ్ళీ ఐసెన్‌హోవర్ పోటీ

విలియంనోలాండ్ ద్వారా ఐక్ నిర్ణయం ప్రకటన

గెట్టిస్‌బర్గ్(పెన్సిల్వేనియా), జూలై 10

తన ఆరోగ్యంవిషయంలో ప్రమేయము లేకుండా ఐసెన్‌హోవర్ యీమారుకూడా అధ్యక్ష యెన్నికకు పోటీ చేయడానికే నిశ్చయించినట్లు రిపబ్లికన్ సెనేటర్ విలియం నోలాండ్ (కాలిఫోర్నియా) నేడు విలేఖరులకు వెల్లడించారు.

నోలాండ్ ఇతర రిపబ్లికన్ కాంగ్రెసుమన్ నాయకులు యీవేళ గెట్టిస్‌బర్గ్ కాలేజీ భవనంలో ప్రెసిడెంట్ ఐక్‌ను కలిసి చాలా సేపు మాట్లాడారు. ఈ మాటలలోనే ఐక్ తన నిర్ణయాన్ని తెలిపాడట.

విలేఖరులతో మాట్లాడుతూ విలియం నోలాండ్ కావించిన యీ ప్రకటనను ఐక్ ప్రెస్ సెక్రెటరీ జేమ్స్ హాగర్టీ తల పంపించి నమస్కరించారు.

యు. పి. వరదల్లో 35 వేల మందికి నిర్వాసన స్థితి

లక్నో, జూలై 10

గత వారంలో వర్షాలు, వరదలవల్ల ముజఫర్ నగర్ జిల్లాలో (యు. పి.) 35 వేల మంది నిరాశ్రయులయ్యారు. కైరాన తహసీల్‌లోని 6 గ్రామాలలో 200 ఇళ్ళు కూలిపోయాయి.

నేడుకూడా ఆకాశం మేఘావృతమై ప్రజలకు భీకరాకారం కొలుపుతున్నదట. ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వము సహాయకార్యక్రమాల నిమిత్తం 13 వేలు సహాయంచేసింది.

అగ్నేయాశియారాజ్యాల సమాఖ్యమూల ఉద్దేశం

బొంబాయిలో సిలోన్ ప్రధాని శ్రీ భండార్‌నాయకే స్పష్టీకరణ

హైదరాబాదు, జూలై 10

లండన్‌నుండి బయలుదేరి కరాచీ మీదుగా బొంబాయికి యీ ఉదయం చేరిన సిలోన్ ప్రధాని శ్రీ భండారు నాయకే కొలంబోకు ప్రయాణమౌతూ శాంతాక్రజ్ విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటించినప్పుడు తాను లండన్‌లో నూబించిన అగ్నేయాశియా శ్రాంత రాజ్యాల సమాఖ్య ఉద్దేశాన్ని వివరించాడు. తాను కావించిన నూతన అగ్నేయాశియా శ్రాంత రాజ్యాల సమాఖ్య ద్వారా దురాక్రమణకు కాకపోయినా ఏదైనా యుద్ధమే వస్తే రక్షణ దృష్టితోను, వాణిజ్య సాంస్కృతిక ప్రయాణ సంబంధాలఅభివృద్ధికి గానుఉద్దేశించినదేగాని సైనికకూటమి దృష్టితో కావించినది కాదని ఆయన అన్నాడు. ఈసమాఖ్యఉద్దేశం తనకు 1949నుండిఉందనీ ఇటువంటిసమాఖ్య ఏర్పడితే హిందూ మహా సముద్రపాంతం కీలక ప్రాంతం కనుక కొలంబో రాజ్యాల వ్యవస్థకన్న విస్తృతమైనది ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల వ్యవస్థకన్న సంక్రమమైనదీ అగు ఒక సమగ్రమాత్మ వ్యవస్థ ఏర్పాటవుతుందని భండారు నాయకే అన్నాడు.

త్వరలో నెహ్రూతో చర్చలు

శ్రీ భండారునాయకే ఇండో-సిలోన్ పౌరసత్వ సమస్యను గురించిన ప్రశ్నకు జవాబిస్తూ లండన్‌లో తానూ నెహ్రూ కలిసి యీ విషయం సాధారణంగా చర్చించినప్పటికీ లండన్ నుండి మూడూ దేశాలకు వెళ్ళిన తర్వాత విపులంగా సమాలోచిద్దామనుకున్నామనీ ఉభయ పక్షాల సమ్మతిభావంతో ప్రయత్నిస్తే ఏ సమస్యగాని పరిష్కారంకాకపోదన్న అనుమానం తనకు లేదనీ త్వరలో నెహ్రూతో తాను చర్చలుజరుపనున్నాననీ అన్నారు.

తాను - మహ్మదలీ

కాశ్మీర్‌ను గూర్చి మహ్మదలీతో చర్చించారా అన్న ప్రశ్నకాయన అందరు ప్రధానులతో చర్చలు జరిపినట్లే తాను మహ్మదలీతో కూడా చర్చలు సాగించానని అన్నాడు. నేను ఆయనతో మాట్లాడిన అంశాలు ఇండియాతో సంబంధించినవి కాకపోవచ్చు; ఈ అంశాలను నేను పరిష్కరింపలేక పోవచ్చు, ఒకవేళ నేను సిద్ధపడినా పాకిస్థాన్ నా ద్వారా పరిష్కారానికి అంగీకరింపకపోవచ్చు, అనిఅలోక్తిగాఅన్నాడు;

మరో ప్రశ్నకు జవాబిస్తూ భండారు నాయకే దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు.

సిలోన్‌లో భాషాసమస్య పరిష్కారమైనట్లేననీ గవర్నర్ జనరల్ కూడా యీ బిల్లును ఆమోదించే ఉంటారని ఇక మిగిలింది ఇంగ్లీషునుండి వ్యవహారాన్ని సింహళీ భాషకు మార్చడం, మైనారిటీలకు అన్యాయం జరుగకుండా చూడడం - యీరెండే ననీ భండారునాయకే అన్నాడు.

సిలోన్ రాజ్యాంగ ప్రకారం ప్రతినిధుల సభ, సిలోన్ సెనేటు మూడింట రెండు వంతుల అంగీకారంతో ఆమోదించినతర్వాత సిలోన్ రిపబ్లిక్ కావడానికి రంగం పూర్తి అవుతుందని మరో ప్రశ్నకాయన జవాబిస్తూ ప్రస్తావించారు.

కామన్వెల్తు దేశాలలోయానోలో చైనాకు ప్రవేశం ఉండాలన్న అభిప్రాయం న్యాయసమ్మతమైనదేనన్న అభిప్రాయం ప్రబలుతున్నదని కూడా అతడన్నాడు.

శ్రీ భండారునాయకే యీ ఉదయమే బొంబాయినుండి బయలుదేరి కొలంబో చేరుకున్నాడు. అక్కడాయనకు ఘనస్వాగతమివ్వబడింది.

నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 54 లక్షల కేటాయింపు

నిజామాబాద్, జూలై 10

ద్వితీయ పంచవర్షప్రణాళికక్రింద నిజామాబాదుజిల్లాకు రాష్ట్రవాణిజ్య పరిశ్రమలశాఖ 46 లక్షలను కేటాయించింది. ఇందుండి 20 లక్షలు వ్యయపరచి నిజామాబాదులో ఒక నేతమిల్లు స్థాపించబడగలదు.

నిన్న కలెక్టర్ శ్రీ సి-శ మూర్తి అధ్యక్షతన యిక్కడ సమావేశమైన జిల్లా ప్లానింగ్ అభివృద్ధికమిటీ సమావేశంలో ఈవిషయం వెల్లడింపబడినది.

నేతమిల్లుకు 20 లక్షలు పోగా మిగిలిన 26 లక్షలు జిల్లాలో చేనేత సిల్కు; ఉన్ని పరిశ్రమలఅభివృద్ధికి వెచ్చింపబడుతాయట.

నిజామాబాదు జిల్లాకు ఈడిగువన కేటాయింపులు కూడా జరిగాయి.

జిల్లాబోర్డు మున్సిపల్ స్కీములు: 21.62 లక్షలు, సాంఘిక సేవాశాఖ: రు. 218976; పునరావాసము: 51 వేలు; వెనుకబడిన తరగతులఅభివృద్ధి 90 వేలు; ఇరిగేషన్: 20 లక్షలు; ఫిషరీలు: 1.05 లక్షలు.

(యు-పి-ఐ)

దేశార్థికప్రగతికి యూనివర్సిటీ విద్యార్థులు ఏమిచేయాలి?

ద్వితీయప్రణాళికావిజయానికై విజ్ఞప్తిచేస్తూ కేంద్రార్థికమంత్రి వివరణ

పూనా, జూలై 10

ఈనాడు విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ ఆర్థిక వ్యవహార రంగంలోని వివిధ శాఖలలో పరిశోధనల ద్వారా దేశార్థికాభివృద్ధి కొంతగానో తోడ్పడే అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయని కేంద్రార్థికమంత్రి శ్రీ సి-డి-దేశముఖ్ ప్రపంచవిశ్వవిద్యాలయాల సర్వీస్ సెమినార్‌లో ప్రసంగిస్తూఅన్నారు.

ఇండియా ఈనాడు ఆర్థిక రంగంలో ఎదుర్కొంటున్న అనేకసమస్యలను ప్రస్తావించి శ్రీ దేశముఖ్ అందులో ఒకటి పెట్టుబడికొరత అన్నారు- మనముందు సామ్యవాద రీతి వ్యవస్థా నిర్మాణ లక్ష్యం ఉంది అలక్ష్యసాధనకై దేశసర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యేట్లు తక్కువ పెట్టుబడితో ఎక్కువ శ్రమశక్తిని దేశస్థులనుండిపొందుతూ ప్రణాళికా వ్యవహారాలు విజయవంతమయ్యేందుకు బయే పద్ధతులు శాస్త్రాలలో ఆర్థికశాస్త్ర విద్యార్థులు పరిశోధించాలని ఆయన సూచించారు. మరో సమస్య ఆర్థిక వ్యత్యాసాలు, వర్గాస్వామ్య వ్యవస్థానుసరణంగా యీ వ్యత్యాసాల నిర్మూలనకు కూడా ఆర్థికశాస్త్రవిద్యార్థులు విధానాలను పరిశోధించాలని దేశముఖ్ కోరారు- ప్రణాళికాబద్ధ కృషివల్ల లభించేఆదాయాన్ని సమాజంలో అన్ని వర్గాలకూ పంచడం ఎలా అనే విషయం కూడా విద్యార్థులాలోచించాలి.

అనలు దేశంలో పరిస్థితులేమిటి, ఇతర వివరాలను సేకరిస్తూ దేశస్వరూపాన్ని తెల్పగల పరిశోధన అన్నింటికన్నా ఆర్థిక రంగంలో ముఖ్యమైనదనికూడా శ్రీ దేశముఖ్ పేర్కొన్నారు.

దేశంలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావించి శ్రీ దేశముఖ్ ఒకవంక ప్రాజెక్టులు మున్నగు వాటి నిర్వహణకు సాంకేతిక నిపుణులు కొరతగా ఉండగా మరోవంక విద్యావికులలో నిరుద్యోగం ఎక్కువగా ఉందనీ యీ లోపాన్ని తొలగించేందుకే ద్వితీయప్రణాళికలో సాంకేతిక ఇంజనీరింగ్ వ్యవస్థల స్థాపనకు ప్లానింగ్ కమిషన్ ప్రాధాన్య మిచ్చిందనీ అన్నారు.

విశ్వ విద్యాలయ విద్యార్థులు తమలోనే కాక తమకుటుంబాలలో తమ చుట్టుపట్ల సమాజంలో దేశాభ్యున్నతికి కృషిచేయాలన్న ఉత్కంఠను గుర్తించడం ద్వారా కూడా దేశార్థికప్రగతికి తోడ్పడ గలరని ఆయనఅన్నారు. ఇందుకు ఉత్కంఠోద్యమం ప్రారంభించాలని ఆయన అన్నారుకూడా.

ప్రపంచశాంతి కృషిని గురించి కూడా ఆయన ప్రస్తావించి ప్రపంచ దేశాలమధ్య వ్యత్యాసాల పరిష్కారానికి ఎలా కృషి జరుగుతున్నదో అలాగే రాష్ట్రాలు, ప్రాంతాలమధ్య వ్యత్యాసాల పరిష్కారానికి కూడా కృషి జరగాలన్నారు.

విశ్వవ్యక్తిగత నిర్వహణాసక్తితోను బాధ్యతలతోను, దీక్షతోను ద్వితీయ ప్రణాళికా విజయానికి తోడ్పడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వాషింగ్టన్ ప్రయాణం

నవంబరు నెలలో భండారు నాయకే మూడు రోజుల వాషింగ్టన్ పర్యటనకు అమెరికాకు రాగలడని వాషింగ్టన్‌లోని సిలోన్ రాయబారి శ్రీ గుణవర్ధన గతరాత్రి ప్రకటించాడు. వాషింగ్టన్‌కు వచ్చేముందా తడు యునో జనరల్ అసెంబ్లీలో వర్గసంగింపవచ్చునట. ఇది నవంబరు 14 ప్రాంతాల జరుగనున్న గుణవర్ధన అన్నాడు. [యు- పి- ఐ]

11,308 మంది ఖైదీల విడుదల

హంగేరీ ప్రభుత్వంచే

బుడాపెస్టు, జూలై 10

పెద్ద పెట్టున ఖైదీల విడుదలచేయటకు హంగేరీ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అనుసరించి వారాలు 11308 మంది కైదీలు విడుదల చేయబడినారు. ప్రభుత్వం ఖైదీల విడుదలతోటు అవసరమున్నవారిని పునరావాసానికి కూడా పూనుకొంటున్నది.

రాష్ట్రపతి ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, జూలై 10

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ యీ వేళ హైద్రాబాదు నుండి న్యూఢిల్లీకి చేరుకున్నారు.

ఇందుకు విద్యార్థులే నాయకత్వం వహింపాలని ఆయన ఆటూ తీరు ఏవిధంగా ఒకసమగ్రవ్యక్తికి జనకత్వస్థితియో అలాగే విద్యార్థి ఒక సమగ్ర పౌరునికి జనకత్వ స్థితిలో ఉంటాడని అన్నారు.

(యు-పి-ఐ)

రామ్‌ప్రసాద్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్
3-6-261 యూనివర్సిటీరోడ్డు, హిమాయత్‌నగర్,
హైద్రాబాద్ - 1.
ఓవర్సీర్స్ కోర్సు
ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములకు రు. 1/- మనియార్డరు ద్వారా "డైరెక్టర్ R. P. C. E 501 జూబిలీహిల్స్ హైద్రాబాద్ 4- కు పంపవలెను. ఇవి పై అడ్రసునందు కూడా దొరుకును.
ఏ.ఎమ్.వి. ప్రసాదరావు బి.ఇ. (ఆనర్స్) ఏ.ఎమ్.ఐ.ఇ.
డైరెక్టరు.

ప్రజాసేవను ఇనుమడించాలి

తమ కార్యకర్తలకు, సభ్యులకు నగర సోషలిస్టు పార్టీ సూచన

హైదరాబాద్, జూలై 10

ఇటీవల జి. గోవింద్ సింగ్ అధ్యక్షతన జరిగిన సోషలిస్టు పార్టీ నగర కమిటీ సమావేశంలో పోయిన నెల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లువేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక తీర్మానం చేయబడినది.

సోషలిస్టు పార్టీ ఏయే నియోజక వర్గాలలో పోటీచేసినదో అక్కడ వేయబడిన ఓట్లలో ఈ పార్టీకి 20 శాతము ఓట్లు వచ్చినవి. ఇన్ని ఓట్లు కాంగ్రెస్ తర్వాత ఈ పార్టీకే వచ్చినవి. ఇది నిలబెట్టిన అభ్యర్థులలో ఏ ఒక్కరూ ఈ మునిసిపల్ ఎన్నికలలో గెలవజాలక పోవుటకు విభిన్నంగా ఎన్నికలందు పోటీకి నిలబడుటకు ప్రయత్నము చేయక పోవుటయేను. ఎన్నికల ఫలితాలు ఎలాఉన్నా ప్రజలకు ఈ పార్టీ యథా ప్రకారంగా సేవచేయగలదు. దీని కార్యకర్తలు, సభ్యులు ఈ మునిసిపల్ ఎన్నికలలో గడించిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని తమ సంస్థను లోపరహితంగా బలీయంగా చేసుకొనవలెనని నగర కమిటీ కోరుతున్నది. అధికార పక్షం తమ అభ్యర్థులు గెలువడానికి కొన్ని అక్రమ విధానాల అవలంబించినదని ప్రజలు దీనిదుశ్చర్యలనరికట్టాలనికూడా సోషలిస్టు పార్టీ నగర కమిటీ అభ్యర్థించినది.

భారత దేశంలో విద్యా విధానం

ప్రభుత్వ ప్రచురణలు

న్యూఢిల్లీ, జూలై 10

భారతదేశపు విద్యా సమస్యలను గురించి జరిపించే ఆనేక కరపత్రాలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యిటీవల ప్రచురించింది. అధ్యాపకులకూ, విద్యాభి విషయమై ఆసక్తి ప్రదర్శించే పాఠకులకూ ఇవి ఎంతో ఉపయోగకరం.

విద్యా మంత్రిత్వ శాఖచే ప్రచురింపబడే "ఎడ్యుకేషనల్ క్వార్టర్లీ" అనే పత్రిక ధర రు. 2-2-0 నుంచి 2 రూపాయలకు తగ్గించబడింది. సెకండరీ పాఠశాలలకు ఈ పత్రిక ఒక రూపాయికే పంపబడుతుంది. టాటికి వార్షిక చందా 4 రూపాయలు మాత్రమే.

రానున్న సంవత్సరాలలో సెకండరీ విద్యా విధాన పునర్వ్యవస్థీకరణవల్ల ఉత్పన్నంకాగల సమస్యలను గురించి చర్చించే ఒక కరపత్రాన్ని కూడా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వెలువరించింది. ఇది భారత దేశంలోఉన్నత పాఠశాలోపాధ్యాయులకు ఎంతోఉపయోగపడుతుంది.

.....

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూలై 10

దేశంలో యీఏడు మార్చిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఫిబ్రవరిలో కంటే 8 కోట 1లక్ష కిలోవాట్ గంటలు ఎక్కువయినది. మార్చిలో మొత్తం 7,154 విద్యుత్సరఫరా సంస్థలు 79కోట్ల85లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తును ఉత్పత్తి చేయగా, అందులో 65కోట్ల కిలోవాట్ గంటలు వాడకందార్లకుఅమ్మకంఅయినది. పైజెప్పిన నెలలో హైదరాబాదులోనికారాబాదువద్దకొత్తగాఒక విద్యుదుత్పాదక సంస్థ, బీహారులో గోవిందపద్ద ఒక కొనుగోలు సంస్థ నెలకొల్పబడ్డాయి.

...—

సన్మాన సభ

సికింద్రాబాద్, జూలై 10

గ్రాయిన్ బజారు ధర్మశాలలో సోండాలజాతిహమాలీలు మరియు ఇతరపౌరుల సమావేశం జరిగినది. దీనికి కె. వెంకటేశం ఎం.ఎల్.ఎ. అధ్యక్షతవహించారు. దీనిలో శ్రీయుతులు కె.ఆర్. ఆలయ్య కార్యదర్శి హైదరాబాద్ స్టేట్ హమ్జార్ సంఘం, బి. మల్లికార్జునరావు కార్యదర్శి నేషనల్ రైల్వే హమ్జార్ సంఘం సికింద్రాబాద్ డివిజన్, ఎమ్. స్వామి గారలు సన్మానింపబడినారు. వీరంతా సిటిజన్స్ ఫ్రంట్ పక్షాన సికింద్రాబాద్ మునిసిపాలిటీకి ఎన్నుకోబడిన కార్పొరేటర్లు.

పక్షము సం॥ ఆషాఢ శు॥ పంచమి
రా. 11-0 ముఖ. రా. 6-51
ఉ. వ. 8 0 మొ; 9-27 వరకు.
రా. వ. 2-16 మొ; 3-45 వరకు.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 జూలై 11

బుధ వారము

రాష్ట్రపతి ఆదేశము

భారతదేశమున నవ సమాజ నిర్మాణమునకై జరుగు కృషి జాతిపిత గాంధీ మహాత్ముడు సూచించిన పద్ధతుల ప్రకారము జరుగవలెనని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ గాంధీ భవనమునకు ప్రారంభోత్సవము గావించుచు చేసిన ప్రసంగమున ఉద్ఘాటించిరి. నిజము విచారించినచో యీ నాడు మనము అనుసరించుచున్న పద్ధతులు గాంధీ మహాత్ముని పద్ధతులకు బిక్కిలి భిన్నమైనవిగా నున్నవనియు, ఇది చాల శోచనీయమనియు రాష్ట్రపతి తమ ఆవేదనను వెల్లడిచేసిరి. ఈ సందర్భమున రాష్ట్రపతి తమ ప్రసంగమున "..... గాంధీజీ స్మారక చిహ్నాలుఇండియాలోనే కాదు, విదేశాలలో కూడ పలు ప్రాంతములందు నిర్మించుచున్నారు. కాని యీ స్మారక చిహ్నాలు అవసరమా? అని ప్రశ్నించుచున్నాను. పూజ్యుడైన జాతిపిత స్మారకచిహ్నాలు ఇటుక, సున్నముతో రూపొందించవలెనా? లేక క్రియారూపమైన సేవా దీక్షతో రూపొందించవలెనా? అనునది ముఖ్యమైన ప్రశ్న. మనము బాపూజీ ఆదర్శాలు అనుసరించు చున్నంతవరకు పెద్ద, గొప్ప భవనాలు నిర్మించినప్పటికిని ప్రమాద మేమియును లేదు. హైదరాబాదులో కూడ యీ స్మారక భవనమైన గాంధీ భవన్‌లో కార్యాలయములు ఏర్పరచుకొని పనిచేయుచున్న వ్యవస్థలు బాపూజీ ఆదర్శాలకు అనుగుణముగా వ్యవహరించ గలిగినచో గాంధీ భవన నిర్మాణమును నేను సంపూర్ణముగా ఆహ్వానించుచున్నాను" అని ఉద్ఘాటించిరి.

రాజేంద్ర బాబు గాంధీ మహాత్ముని ఆంతరంగికులలో ముఖ్యుడు. గాంధేయ పద్ధతులను అక్షరాల అనుసరించు భారత నాయకులలో రాజేంద్ర బాబు అగ్రగణ్యుడు. నిజానికి నైతికముగా గాంధీ మహాత్ముని ప్రక్క నిలువ గలిగిన వ్యక్తి యెవరని ప్రశ్నించినప్పుడు, వెంటనే భారతీయు లందరికిని రాజేంద్ర బాబు పేరు పెదవుల మీద తాండవించ గలదు. అటువంటి మహనీయ వ్యక్తిత్వము కలిగిన రాజేంద్ర బాబుకు మనము యీనాడు పదే పదే గాంధీమహాత్ముని పేరు ఉచ్చారణ గావించుచు, మన చర్యలలో మాత్రము అందుకు విరుద్ధముగా వ్యవహరించు నిదర్శనాలు హృదయావేదన కలిగించుటలో యెట్టి ఆశ్చర్యము లేదు. అందుచేత రాష్ట్రపతి భారతీయులకు యీ సందర్భమున సరియైన సందేశము యిచ్చుట జరిగినది.

మన ఆదర్శము సర్వదా పవిత్రమయినదిగా నుండవలెననియు, దానిని సాధించుటకు మనము అవలంబించు పద్ధతి సర్వదా పవిత్రమైనదిగానే యుండవలెననియు గాంధీజీ అభిప్రాయము. ఇతరులకు బోధించుటయేకాక స్వయముగా దీనిని తన జీవితములో ఆచరణకు దెచ్చిన పూర్ణ పురుషుడు గాంధీమహాత్ముడు. సత్యాహింసలను రాజకీయాలకు అన్వయించిన విశిష్ట వ్యక్తి ప్రపంచ చరిత్రలో యీనాటి వరకును గాంధీ మహాత్ముడొక్కడే కనుపించుచున్నాడు. తాను తప్పిదము గావించినప్పుడు దానిని ఒప్పుకొనుటకు బాపూజీ యెన్నడు జంకలేదు. తనకు యెంత దగ్గరివారైనప్పటికిని వారు తప్పు జేసినప్పుడు దానిని ఖండించుటకు గాంధీజీ యెన్నడు వెనుదీయలేదు; క్రమశిక్షణ రాహిత్యము ఆయన సహించలేదు; సైనిక క్రమశిక్షణ వంటిది ఆయన క్రమశిక్షణ. నీతికి విరుద్ధమైన శీలమును గాంధీ మహాత్ముడు ఆమోదించలేదు. ఆడంబరము ఆయనకు యెన్నడు ఇష్టముగానుండలేదు. కుట్రలు, ప్రతీకార స్వభావము మొదలైన దుర్మార్గములను గాంధీజీ దగ్గరకు రానీయలేదు. ధర్మ పాలనమునందు స్వపక్ష పరపక్షములను ఆయన పాటించలేదు. ఆయన నడిచినది ప్రేమ మార్గము; ఆయన ఆరాధించినవి సత్యాహింసలు; ఆయన పాటించినది నీతి; ఆయన అనుసరించినది నిర్మాణాత్మక కార్యక్రమము; ఆయన విధించినది క్రమశిక్షణ; ఆయన విలువనిచ్చినది త్యాగమునకు; ఆయన తన జీవితమును అంకితము జేసినది దేశమునకు. వసుధయే తన కుటుంబముగా భావించిన ఉదార చరితుడైన ఉత్తమ పురుషుడు గాంధీ మహాత్ముడు. అందుచేత ఆయనను స్మరించిన ప్రతి సందర్భము నందును రాష్ట్రపతికి ఆయనలో మూర్తీభవించిన సద్గుణములు జ్ఞప్తికి వచ్చుట సహజము. ఆ సద్గుణములలో పాటు మహాత్ముని త్యాగ మూర్తి తన హృదయదర్పణము నందు ప్రతిబింబించగా, జాతిపిత ప్రాతినిధ్యము వహించిన సద్గుణాలను మనము అనుసరించవలెనను ఆదేశము భారతీయులకు రాష్ట్రపతి ఇచ్చుట జరిగినది. అది ఉత్తమ సందేశము.

—

వికలాంగుల సంక్షేమం

సంస్థలకు గ్రాంట్లు

న్యూఢిల్లీ, జూలై 10

1953 నుండి 1956 వరకు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలివారు 34 అంధజననసంరక్షణసంస్థలకు1,77,263 రూ. ధనసహాయంచేశారు. ఇదేకాకుండా 22 బధిర,మూకసంక్షేమసంస్థలకు 70,750 రూ, యింకో అయిదు అంధ,మూక,బధిరపంక్షేమ సంస్థలకు 31,500 రూ. ఇదే కాలంలో వికాలాంగులకు పంజారు చేయబడ్డాయి. ఈసంస్థలలో నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలపాలలో విద్యాబోధన కూడా చేసిఉంది-

ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు సంఘం

యువజన, విద్యార్థి ఉద్యమ నిర్మాణము

విజయవాడ, జూలై 10.

ఆ. ప్రా. కాం. సం. వారు యువజనులను, విద్యార్థులను, సంఘటితపరచి, దేశపునర్నిర్మాణకార్యక్రమములలో ఆసక్తి కలిగించుటకు అనేక ప్రయత్నములు చేయుచున్నారు. ఈ సందర్భములో వారు యువజన, విద్యార్థిశిక్షణ శిబిరములను నెలకొల్పుటకు సిద్ధమవుతున్నారు. వారి ఆర్థనైజర్లు దేశవ్యాప్తంగా పర్యటనచేసి తీవ్రకృషిచేయుచున్నారు. శ్రీ హీరాలాల్ బోసు కూడ ఆంధ్రలో సంచారముచేసి యుండిరి.

ఆంధ్రలో యువజన విద్యార్థి ఉద్యమాలను, కాంగ్రెసు యాజమాన్యమున పటిష్ఠముచేయు నిమిత్తము, ఆం. ప్రా. విద్యార్థి కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు, శ్రీయుతులు వింజమూరి రాజగోపాలాచారి, జొన్నల రాధాకృష్ణరెడ్డిగార్లను పర్యటన చేయవలసినదిగాకోరినది. వారు జూలై, ఆగస్టు మాసములలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించెదరు.

—

బొంబాయినగర భవిష్యత్తు

జాల్నా తాలూకా ప్రజల అసంతృప్తి

హైదరాబాద్, జూలై 10.

జాల్నా తా॥ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు జి. టి. రత్నపర్థి బొంబాయి నగర భవిష్యత్తును గూర్చి ప్రకటనినివారి చేసిన ప్రకటన ఈ తాలూకా ప్రజలకు తీవ్రఅసంతృప్తిని కలిగించిందని హైదరాబాదు హోం మంత్రి డి. జి. బిందూకు నివేదించారు. ఇంకా వీరు బొంబాయి నగర భవిష్యత్తునుగూర్చి నాగపూరు ఒప్పందాన్ని అమలుపర్చటం జరగుటలేదని తెల్పారు.

ఈ మధ్య జాల్నా తాలూకా కాంగ్రెసుకమిటి సమావేశమైనప్పుడు అక్కడి తాలూకా కాంగ్రెసు వ్యవస్థను బలపరచుటకు తీసుకోదగిన చర్యలను గూర్చి చర్చించటమైనది. ప్రస్తుత పరిస్థితులలో మహారాష్ట్రమునకు పూనాను రాజధానిగా చేయడం తగునని బొంబాయి సమస్యను పరిష్కరించుటకు చట్టబద్ధమైన పరిస్థితులను అనుసరించాలెనని భావించడమైనది. మహారాష్ట్ర హైకోర్టు యొక్క ఒకబెంచిని ఔరంగాబాదులోఏర్పాటుచాలని, జాల్నాను జిల్లాగా మార్చాలని సూచించడమైనది.

—

కాళిదాసదినోత్సవం

హైదరాబాద్, జూలై 9.

హైదరాబాదు- దక్కన్ గాలీ పూరా సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన నేటి సాయంత్రం కాళిదాస దినోత్సవం జరుపబడింది. సభకు సమాచార పౌరసంబంధములశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు అధ్యక్షతవహించారు. పలువురు సాహితీపరులు, పండితులు, న్యాయవాదులు సభకరుదెంచారు.

ప్రారంభంలో అకాడమీ కార్యదర్శి శ్రీ యం. నారాయణశాస్త్రి సదులకు స్వాగతం చెబుతూ కాళిదాస మహాకవి జీవితమును, ఆయన రచనలను సంక్షిప్తంగా వివరించారు-

ప్రముఖ సంస్కృత విద్వాంసులూ, రిటైర్డు సెషన్స్‌జడ్జి అయిన శ్రీ గుండేరావు హర్కారేగారు ప్రసంగిస్తూ కాళిదాసు తన మేఘసందేశ కావ్యంలో "అహ ధన్యా ప్రథమ దివసే" అని వ్రాసియున్నాడు. గనుక ఆషాఢమాసంయొక్క మొదటిరోజున ఆ మహాకవి దినోత్సవం జరుపడం ఎంతైనా సముచితంగా ఉన్నదని అన్నారు- ఒక్క కాళిదాసు మాత్రమే సహృదయుడైన పాఠకుణ్ణి మరొక భావనా ప్రపంచములోకి గొనిపోయి అక్కడ పాఠకుడు తనకు తానే రసానుభూతిని పొందునట్లు చేయగల వ్యంగ్య వైభవాన్ని ఈ కావ్యంలో చిత్రించగలిగాడని ఉపన్యసిస్తూ శ్రీ రావుగారు ఇతర సంస్కృత కవులతో పోల్చినప్పుడు కాళిదాసు ఏ యే విషయాలలో గొప్పవాడో ఉదాహరణ శ్లోకాలతో సహా వివరించారు.

కన్నవీ-విన్నవీ

'ముద్దసాని'

మానవునిలో మానసిక పరివర్తనం గానంతవరకూ అతని పూర్వాశ్రమ వర్ధనుల ధోరణిలోనూ, ఆచార విచారాల పంథాలోను ఎంతమాత్రం మార్పు వచ్చుటకు అవకాశంలేదు కాబట్టి ప్రపంచపోకడలో మార్పు రావాలన్న మనిషిలో మానసిక పరివర్తనం తప్పకుండా కలిగి తీరాలని రాడికల్ హ్యూమానిస్టు శ్రీ యం. యన్. రాయ్ ప్రబోధించారు. శ్రీ యం. యన్. రాయ్ జన్మతః పెద్ద ఆలోచనలూ, ధీశక్తిగల ప్రతిభాశాలి కాబట్టి మనిషినిపరివర్తనకూ ప్రపంచ మార్పుకూగల సంబంధాన్ని గురించి క్షుణ్ణంగా ఆలోచించి యావత్ప్రపంచజనాళి బాగోగులకు సంబంధించిన విషయాలను ప్రవచించ గలిగారు. విశ్వ మానవ కళ్యాణాన్ని కాంక్షించు ధీమంతుల విచారధారనహజ గంభీర ధోరణిలోనే ప్రవహిస్తుందనుటలో సందేహంలేదు.

శ్రీ యం. యన్. రాయ్ మరియు వారి మానసిక పరివర్తన సిద్ధాంతం ఎలాఉన్నా విశాల ప్రపంచానికంత అటింపు ఉండకపోయినా చిన్న ప్రపంచాన్ని (అనగా రాష్ట్ర రాజకీయాలను) అర్థం చేసుకొనుటలో అలవాటు ప్రకారంపోరాటాలు వ్రాయ పాత్రికేయుల తరణోపాయానికి శ్రీ రాయ్‌లాంటి ధీమంతులే లేదైనా మార్గం చూయిస్తే లోకల్ పాఠక జనమంతా తరించేవారుగదా యని ఈ సామాన్యుని ఆకాంక్ష ఏనాటినుండో పరవళ్ళు తొక్కుతూ ఉన్నది. రెండు రోజుల క్రితం సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు పోటీచేసి ఓడిపోయిన ఒకానొక వ్యక్తి మూతా రాజకీయాలవలలో చిక్కి ఓటమిజెందాడనిఅనాకలూ చెవాకులూ చేర్చి ఒకానొక హైదరాబాదుదినపత్రికలోప్రకటితమైనది. అసలు రాజకీయాపుటడుసులో కాలూనే వారందరూ ఏదో ఒక ముఠాకు లంకెపెట్టుకొని ఉండి సమయానుకూలంగా పదవీ వ్యామోహాలకు పడరానిపాట్లు పడుతుంటారు. అలాంటివారికు లేముఠాకు చెందినవారు సాధించు సామ్రాజ్యం వైయక్తిక భోగాలకే సరిపడీ సరిపడకుండా ఉంటుంది. విన్నప్పుడు ఒకానొక వ్యక్తి ఈ గూర్పువాడా, ఆ ముఠావాడా అని వేలెత్తి చూపి స్వీయ సంకుచిత స్వభావాన్ని కలంపోట్ల ద్వారా వెల్లడించుకొనుచు అమాయక పుపాఠక లోకాన్ని భ్రమింప చేయవ్రాతలవల్ల సాధించు పరమార్థమునేది అటుంచి తన ఆత్మనే కాస్తంతగా ఒకరి "దోహుకులకు దాసుడై' వందించుకుంటారో నన్నవిషయం మాత్రం సుస్పష్టమౌతుంది. ఫలానా విషయం ఇలాఉందని తెలిసియున్నా అది 'నసేమిరా'అలాకాదని'నందిని పందిగా' మార్చి స్పష్టీకరించు వాడు పాఠక జనాన్ని మోసగించుటకు ముందు లేఖకుడే ప్రప్రథమంగా ఆత్మవంచనకు లోనై వారివంటివారి తరుణోపాయానికి మార్గాన్ని అన్వేషించడానికి శ్రీ యం-యన్ రాయ్‌లాంటి సూర్యులు కాబుయ్యలు దిగివచ్చి 'థీసిస్' వ్రాసి నా ఆదరణ రీత్యా కలుగు ఫలితం శూన్యమనే నుడువవలసి ఉంటుంది. అలాంటి పాత్రికేయులను ఇట్టలో వేసుకొని 'డూడూ' బసవన్నలచేసి తమ ధ్యేయాన్ని సాధించడానికి ఉబలాటపడు రాజకీయ నాయకులకారినుండి శీఘ్రమే విముక్తి లభించుగాక యని సామాన్యులు అనవరతం ప్రార్థిస్తూ ఉండాలిసిందే!

... ...

గత నాలుగైదువత్సరాల నుండి ఇక్కడి విశ్వవిద్యాలయాధికారులు పార్టుటైమ్ ఆధ్యాపకులకు అవకాశం కల్పించి ఆశ్రితజన పక్షపాతంలో తమకు వ్యామోహం కలదని ఆచరణరీత్యా నిరూపించు కుంటున్నారు. పార్టుటైమ్ అధ్యాపకులను నియమించడానికి కారణం విశ్వవిద్యాలయం లోటు బడ్జెట్టులో ఉండుటయే కారణమని అధికారులు ఒక సాకును అదనుగా తీసికొన్నారు. లోటు బడ్జెటు విశ్వవిద్యాలయాలకు సర్వసాధారణమేకదా! ఇకపోతే పార్టుటైమ్ అధ్యాపకుల నియామకం ద్వారా జనక్రమేణ పెరిగిపోతున్న మాస్టరు పట్టభద్రుల నిర్వ్యాపార సమస్యను కొంత వరకైనా తొలగించిన వారమౌతున్నామని అధికారుల మరోసాకు! అంతవరకు బాగానేఉంది. కాని ఆదరణ రీత్యావారు చేస్తున్నది మరొకటి. సూక్ష్మంగా పట్టభద్రులైన యోగ్యతా యోగ్యతల నంతగా పరిశీలించక కొన్ని సంవత్సాల క్రితం పింఛను పుచ్చుకొన్న వృద్ధజంబుక పండిత ప్రకాండులకూ పూర్తిగా ఉద్యోగంలో చేరిపోయిన వారికి అధిక గంటలనిస్తూ అందుకు అదనంగా ప్రతిఫలం చెల్లించుకుంటూ నిర్వ్యాపారులైన యువక పట్టభద్రులను అదే దశలో ఉంచుట సర్వసాధారణంగా జరుగుతూనేఉంది. ప్రథమశ్రేణి అనంతరం ద్వితీయశ్రేణి పట్టములు గణించబడునని చెబుతూనే తృతీయశ్రేణి వారికే ప్రథమంగా వాసుహస్తం చూపడం శోచనీయం. విశ్వవిద్యాలయాధికారులు, ముఖ్యంగా ఆయా ప్రాంతీయ భాషల శాఖాధికారులు పై లిఖిత విషయాలను గమనించి యువక బృందానికి ఇతోధికంగా తోడ్పడగలరని మా ఆశయం.

బొగ్గుగనుల యజమానుల ధోరణి

ట్రిబ్యూనల్ అవార్డును సక్రమంగా అమలుపరచాలని అభ్యర్థన

హైదరాబాద్, జూలై 10

మే నెల 26వ తేదీన బొగ్గుగనుల ట్రిబ్యునల్ అవార్డును భారతప్రభుత్వం ప్రకటించినతర్వాత పైఅవార్డును అమలు పర్చటంలో వచ్చేసాధక బాధకాలనుగురించి నిర్ణయంచేయుటకొరకు చీఫ్ లేబరు కమీషనరు ధన్‌బాద్‌లో జూన్ 15వ తేదీన గనులయజమానుల కార్మికప్రతినిధుల ప్రభుత్వప్రతినిధుల సమావేశాన్నొకదానిని ఏర్పాటుచేశారు. ఆ సమావేశానికి చీఫ్ లేబర్ కమీషనర్ కార్మికసంఘాల ప్రతినిధులుమాత్రమే హాజరయ్యారు. బొగ్గుగనుల యజమానులు తమప్రతినిధులనుపంపనిరాకరించారు అని సింగరేణికాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణగారు ఒక ప్రకటనలో తెలుపుచున్నారు.

అవార్డును అమలు జరిపేటప్పుడు ట్రిబ్యునల్‌వారుచేసిన నిర్ణయాలకు అర్థంచెప్పుకోవటంలో యజమానులకు, కార్మికులకు బేధాభిప్రాయం వచ్చినపుడు దానిని పరిష్కరించటానికి, వివిధకంపెనీలు అవార్డును సక్రమంగా అమలుపరుస్తున్నాయో లేదో తనఖీచేసి అన్నికంపెనీలు ఖచ్చితంగా అమలుపర్చేట్లు చూడటానికి ఒక త్రైపాక్షిక కమిటీనినియమించుటకు ధన్‌బాద్ సమావేశము ఏర్పాటుచేయబడింది. బొగ్గుగనుల యజమానులు పాల్గొన్నట్లయితే అలాంటికమిటి ఏర్పడి యుండేది. వివాదాస్పదమైన అంశాలపై త్రైపాక్షిక కమిటీయిచ్చే అభిప్రాయాలను చేసేనిర్ణయాలను అమలుజరిపించటానికి ఉద్యోగ బృందాన్ని నియమించేవిషయంపైకూడ నిర్ణయం తీసుకోబడి యుండేది- అలాకాకగిగినట్లయితే దాదాపు మూడునంవత్సరాలుగా ఎదురుచూచిన అవార్డును అమలుపర్చటానికి అన్నిపక్షాలు చిత్తశుద్ధితోప్రయత్నిస్తున్నామనే విశ్వాసం కార్మికులకు కలిగేది. కానిదురదృష్టవశాత్తు బొగ్గుగనుల యజమానులు వింతధోరణి నవలంబించి సహాయనిరాకరణ చేశారు-

ఏదిఏమయిన ట్రిబ్యునల్ అవార్డుపై అప్పీలుచేసేగడువు ముగిసి, అప్పీలుచేయటం లేదని వెంటనే అవార్డును అమలుపర్చ వలసిందిగా మనంఘనభ్యులైకంపెనీలబొగ్గు తన కంపెనీయజమానుల సంఘాలు మూడు ఆదేశాలివ్వటం జరిగింది. అంతేగాక అన్ని రాష్ట్రాలకు బొగ్గుధరను పెంచుతూ భారత ప్రభుత్వము ప్రకటన చేసింది.

కాబట్టి అవార్డుకు ఎటువంటి వికృతార్థాలు కల్పించకుండా వున్నదున్నట్లుగా అమలు పర్చటము యీకంపెనీ యజమానుల కర్తవ్యము ఆదరణలో వచ్చే అనేక సమస్యలపై చర్చించి నిర్ణయించుటకు భారతదేశం మొత్తానికి ఒక కమిటి, అమలును తనిఖీచేసే బృందము నియమించబడాలి. యీవ్యవహారంటనే జరగాలి.

ఈ సందర్భములో యీనెల మూడవవారంలో 20వ తేదీ ఛాయల ధన్‌బాద్‌లో త్రైపాక్షిక సమావేశము జరుపటానికి చీఫ్ లేబరు కమీషనర్ నిర్ణయించుకొన్నట్లు తెలుస్తుంది-

అందువల్ల బొగ్గు కంపెనీల యజమానులు, యీ పర్యాయం జరగబోయే ధన్‌బాద్ సమావేశానికి తమ ప్రతినిధులను తప్పనిసరిగ పంపవలెనని అవారును అక్రమంగా అమలు జరుపుటకు ముందుకు రావలెనని కోరుచున్నాను. సింగరేణి కాలరీస్ కంపెని సభ్యురాలుగాయున్న గని యజమానుల సంఘము (ఇండియన్ మైనర్స్ అసోసియేషన్) బొగ్గు పరిశ్రమలో విశిష్ట స్థానము కలిగియున్నది.

అందువల్ల పై అసోసియేషన్ ధన్‌బాద్ సమావేశానికి తన ప్రతినిధులను పంపేటట్లు సింగరేణి కాలరీస్ కంపెనీవారు చొరవ తీసుకోవలెనని యీ సందర్భంలో కంపెనీ డైరెక్టర్లకు విజ్ఞప్తి చేయుచున్నాను.

భూకంపంవల్ల నష్టాలు

వికెన్స్, జూలై 10

ఏగియన్ సముద్రంలోగల సాంటోరిన్ ద్వీపంలో తీవ్రమైన భూకంపం బయలు దేరడంవల్ల చాలా నష్టం కలిగినదని తెలుస్తున్నది. ఇది గ్రీక్ దీవులలోనిది. ఇందు అన్నిపర్వతం కలదు-

ఇక్కడి భూకంపపు తాకిడి వికెన్స్‌కు గూడా తగిలినది. ఒక గ్రీక్ యుద్ధనౌక ఈ ప్రాంతానికి అవసర సహాయానికై పంపబడినది.

అవార్డును అమలుపర్చ వలసిందిగా మనంఘనభ్యులైకంపెనీలబొగ్గు తన కంపెనీయజమానుల సంఘాలు మూడు ఆదేశాలివ్వటం జరిగింది. అంతేగాక అన్ని రాష్ట్రాలకు బొగ్గుధరను పెంచుతూ భారత ప్రభుత్వము ప్రకటన చేసింది.

కాబట్టి అవార్డుకు ఎటువంటి వికృతార్థాలు కల్పించకుండా వున్నదున్నట్లుగా అమలు పర్చటము యీకంపెనీ యజమానుల కర్తవ్యము ఆదరణలో వచ్చే అనేక సమస్యలపై చర్చించి నిర్ణయించుటకు భారతదేశం మొత్తానికి ఒక కమిటి, అమలును తనిఖీచేసే బృందము నియమించబడాలి. యీవ్యవహారంటనే జరగాలి.

బాదేపల్లి హైస్కూలులోని అవక తవకలు

ఆర్యా!

విద్యా కమిటివారిచే నిర్వహింపబడుచున్న యీ హైస్కూలునందు తగు నిరీక్షణ లేనందున పాలకాలము నుండి అందు పనిచేయుచున్న కమిటి ఉపాధ్యాయులు అనేక కష్ట నష్టములకు గురియగుచున్నారు. దీనికి అనేక కారణములు కలవు. అందు ముఖ్యమైన మొదటి కారణము ఉపాధ్యాయులవేతనములు, కమిటీకి సరియగు ఆర్థిక స్తోమతులేనందున ప్రభుత్వమిచ్చు సహాయ ధనముపైనే ఆధారపడుటవలన, పెలవారిగా ఉపాధ్యాయులు జీతములులేక బాధపడుచున్నారు. రెండవకారణము కమిటివారు సుశిక్షితులు కానందున ప్రధానోపాధ్యాయుడు వారి అనుయాయులు చేయు దురాగతములు విద్యానంస్థకు అపకీర్తి నష్టములు చేయుచున్నవి. మూడవ కారణము ప్రధానోపాధ్యాయుడు వారి అనుయాయులు విద్యార్థుల అభిమానమును చూరగొనుటకు సోదర ఉపాధ్యాయుడు వారి అనుయాయులు విద్యార్థుల అభిమానమును చూరగొనుటకు సోదర ఉపాధ్యాయులను అనూయతాకింపపరుచుటకుప్రయత్నించుచుండిరి. నాల్గవకారణము కన్ని, విన్ని, యెరుగని మనస్వర్థలను, రాజకీయ వాతావరణమును సృష్టించి ఉపాధ్యాయులను విద్యార్థులనుముక్కలవారిగా విభజించి ప్రధానోపాధ్యాయుడు వారి అనుయాయులు తమ యిష్టమొచ్చిన రీతిగా ప్రవర్తించుచున్నారు. ఆకారణమున పాఠశాల యందలి విద్యావిధానము పూర్తిగా అడుగంటినది. యీ సంవత్సరపు హెచ్. ఎస్. సి. పరీక్షా ఫలితములే దీనికి ఉదాహరణ. ఆరవ కారణము స్వలాభమును పొంది శాస్త్రీయ ప్రధానోపాధ్యాయుడు, తదితర ఉపాధ్యాయ బృందమునకు తెలియకుండా విద్యార్థులకు దొంగ సర్టిఫికెట్లు నిచ్చుట, అవసరమగు సర్టిఫికెట్లు లేకుండా విద్యార్థులను యథేచ్ఛగా తరగతుల యందు చేర్చుకొనుట మొదలగు పనులు చేయుచుండిరి. ప్రధానోపాధ్యాయుడు వీరి చేతిలోని కీలుబొమ్మవలె నటించుచున్నందున పైదుష్ట చర్యలన్నియు నిర్విఘ్నముగా కొనసాగుచున్నవి. వీరి దుశ్చర్య ఫలితముగా యిటీవల కొందరు ఉపాధ్యాయులు స్కూలునుండి కైదులు నుట సంభవించినది. 5 (అదేకాకుండా తమ కనుకూలము, అవసరమగు సమయములందు పాఠశాలలకువెలువలిచ్చు చూ, ప్రణాళికానుగుణ్యముగ విద్యాబోధనకు అవరోధమును కలిగించుచున్నారు. ఇది విద్యార్థులకు నష్టదాయకము) రాష్ట్రమందలి విద్యా విధానమునకు తీరని మచ్చ- ప్రభుత్వము అతిత్వరలో యీ విషయములపైతగు చర్యలనుగైకొని, నటివిద్యా విధానము అభివృద్ధి చెందునట్లు చేయగలదని ఆశించుచున్నాము.

హైదరాబాద్
10-7-56

ఇట్లు
బాధిత
ఉపాధ్యాయులు

లేఖావళి

హరిజనుల హక్కుల రక్షణ

ఆర్యా!

మనము పాశ్చాత్య పరిపాలన నుండి విముక్తి చెందినా, కొన్ని ప్రాంతములందలి వెనుకబడిన గ్రామములలో క్రైస్తవమత వ్యాప్తికై అన్నివిధముల అన్యాయముగ హరిజనులను మోసగించి వారి హక్కులను క్రైస్తవులే లాభదాయకముగా వినియోగించుకొనుచున్నారనుట అతిశయోక్తి కాజాలదు. పౌరుల హక్కులు రాజ్యాంగములో వివరముగా విశద పరిచినను, ప్రజలు అమాయకులు గావ యిట్టి అవకాశమును తగు విధముగా వినియోగించుకోలేని స్థితిలోనున్నారు. ఈ సమస్య కేవలము ఒక ప్రాంతమునకు చెందినదిగాదు- యావత్తు భారతావనికి చెందినదే- ఈ సందర్భంలో జరుగుతున్న చెక్కు దౌర్జన్యపర్యాల వుదాహరింప వచ్చును.

భారత రాజ్యాంగము హరిజనుల కన్ని విధములైన సౌకర్యముల కల్పించి వారికి సంఘములో సమాన స్థాయికి పచ్చుటకై యెన్నో యేర్పాట్లు కలుగజేసినది. అట్టి సౌకర్యములన్నియు నిజానికి వారు వినియోగించుకొనుచున్నారా?

కొందరు భారతీయ హరిజనులు ఒక కాలములో క్రైస్తవమతము స్వీకరించి, తత్సంస్థలద్వార కొన్ని లాభములు పొందియున్నారు. ప్రస్తుతము మేమే' హరిజనుల మనము, యీ అభివృద్ధి ప్రణాళికలలో భద్రపరచబడిన హక్కులకు వారు వారనులనుచెప్పుకొనుచువినియోగించుకొనుచున్నారు హరిజనులను కాపాడవలయనినిప్రస్తుతము అమలులోవున్న ఋజువువరుచు (సర్టిఫై) విధానమును మార్చవలయును. సర్టిఫికేటుయివ్వకముందు, వచ్చినవారిని తమ గ్రామపెద్దకారులనుండి సర్టిఫై చేయించి పంపమన్నచో వారు జనాభా రిజిస్టరులనుబట్టి రిపోర్టు చేయుదురు.

మీకు సువాసన తెలియునట్లైతే



మీరు స్వస్తిక్ సువాసనగల క్యాస్టరాయిల్‌యొక్క వాసన చూసియుండితీరవలయును. ఈ సువాసన విరాళరించలేనిదై మరియు యితర అనేక హేరాయిల్ల నుండి సులభముగా ప్రత్యేక పరచును. అంతేకాక ఈ హేరాయిల్ పెంపుకలను వత్తి దువ్వకయే సరిగా మంచును.

స్వస్తిక్ సువాసనగల క్యాస్టరాయిల్

ది స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

మంచి తరగతి పప్పులు మరియు హైర్ ఆయిల్ తయారుచేయువారు

S.O.H. 228 -7Pm

భూదాన గ్రామాలు

హైదరాబాద్, జూలై 10

భూదాన యజ్ఞములో భూములు ఒకే చోట ఏకఖండముగ లభించిన ఈ క్రింది స్థళాలలో నూతన గ్రామములు నిర్మింపడానికి సంకల్పింపబడినది.

వరంగల్ జిల్లా

1. ములుగు తాలూకా మచ్చాపురంవద్ద 865 ఎకరముల భూమి, నూరు కుటుంబములు నర్సింహానగరమను పేరుతో.

2. పర్కాల తాలూకా ఉడ్తల కొత్తపల్లివద్ద సుమారు 800ఎకరముల భూమి నూరు కుటుంబములతో.

3. పాఖాల తాలూకాగుండెంగవద్ద 500 ఎకరములభూమి 50 కుటుంబాలతో ఒక గ్రామము.

హైద్రాబాద్ జిల్లా

4. ఇబ్రాహీం పట్నంతాలూకా మునగల్‌వద్ద 1800 ఎకరముల భూమి 150 నుండి 200 కుటుంబాలతో.

ఈ గ్రామాలలో నివసించువారందరికి భూములిప్పింపబడును. వారు భూమిలేనివారై ఉండి ఈ క్రింది నియమముల పాటింపవలసియుండును.

1. గ్రామంలో ఇవ్వబడిన భూమి అమ్ముకొనే వీలుఉండదు.

2. వస్త్రావలంబనకుగాను నూలు వడకే శిక్షణ యిప్పింపబడును. నేర్చుకోవలె.

3. కల్లు, సారాయి మొదలగు నిషేధపదార్థములనుపయోగించరాదు.

4. తగాదాలు కలిగినచో గ్రామములోనే పంచాయత్ ద్వారా పరిష్కారం చేసుకోవాలె.

మొదట వరంగల్ జిల్లాలోగల గ్రామములలో కుటుంబ నమీకరణకు ప్రశాంతియనమితి కార్యకర్తలు ఈ క్రింది స్థళాలకు వెళ్ళుచున్నారు. నివాసమునకుగాను రాదలచుకొన్నవారు కార్యకర్తలతో యీ క్రింది తేదీలు అయ స్థలాలలోకలిసి తమ సాధక బాధకాలు చెప్పుకోవచ్చును చర్చింపవచ్చును.

1. పర్కాల తాలూకా ఉడ్తల కొత్తపల్లి తేది 11, 12 జూలై 1956.
2. ములుగు తాలూకా మచ్చాపురం తేది 13, 14 జూలై 1956.
3. పాఖాల తాలూకా గుండెంగ తేది 15, 16 జూలై 1956.

ఇది గ్రామ రచనకు నూతన వ్యవస్థకు సంబంధించిన ముఖ్యమగు కార్యక్రమము. కాబట్టి అందరి సహకార సద్భావములు భూదాన నమితికి అవసరము.

పరమాణుశక్తి పరిశోధనలు

ప్రయివేటు పరిశ్రమలకు ప్రోత్సాహం

వాషింగ్టన్ జూలై 10

పరమాణుశక్తిని శాంతియతోపయోగాలకు వినియోగించడానికిగాను సారవంతం చేయబడిన యురేనియంను (ఎన్‌రిచ్‌డ్ యురేనియం) తయారుచేసే ఫ్యాక్టరీని ప్రయివేటు యాజమాన్యావ నిర్మించడానికి పరమాణుశక్తి సంఘం దర్యలు తీసుకుంటున్నది.

యురేనియం హెక్సాఫ్లోరైడ్ మిశ్రమ ద్రవ్యమే (కాంపౌండ్) సారవంతం చేయబడినయురేనియం. సహజమైన యురేనియంలో కనుపించే దానికంటె విచ్ఛేదకరమైన (ఫిషనబుల్) యురేనియం 235రేను ఎక్కువ పాలు నిగ్గుతీసే (కాన్సెన్‌ట్రేట్) వాయువ్యాపనయంత్ర సాధనలలో (గాసియస్ డిఫ్యూజన్ ప్లాంట్స్) ఉత్పత్తిఅయే పదార్థమిది. ఈ మిశ్రమ ద్రవ్యం ప్రస్తుతం పరమాణుశక్తి సంఘంవారి యాజమాన్యాన పున్న సంస్థలలోనే తయారవుతున్నది. అయితే సెప్టెంబరు 13-15వ తేదీలమధ్య ఓక్‌రిడ్జులో (టెనిస్సీ) పరమాణుశక్తి సంఘం సమావేశమౌతుంది. ఈ సంఘంవారు సేకరించిన కొన్ని సాంకేతిక విషయాలను పరిశ్రమలను తెల్పడానికి ఈ సమావేశం జరుగుతున్నది. వారు తెల్పే విషయాలలో పరమాణుశక్తిని శాంతియత కార్యాలకు వినియోగించుకొనడానికి అవసరమైనట్టు రేడియోధార్మిక శక్తిలేని సారవంతం చేయబడిన యురేనియమును ఇంధనంగా తయారు చేసుకోగల పద్ధతులు వుంటాయి.

సారవంతం చేయబడిన యురేనియం హెక్సాఫ్లోరైడ్‌నుంచి యురేనియం లోహం తయారు చేయడాన్ని గురించిన సమాచారమూ యురేనియం డయోక్సయిడ్, యురేనియం నట్రేట్, యురేనియం సుక్కునుగ (స్కాబ్) తిరిగి రాబట్టడాన్ని గురించిన సమాచారమూ కూడా ఆ సమావేశంలో తెలియచేయబడుతాయని పరమాణుశక్తి సంఘంవారు అన్నారు.

అస్పృశ్యతా నివారణ

వివిధ హరిజన సంస్థల అభిప్రాయం

కొత్తఢిల్లీ, జూలై 10

దేశంలోని కొన్ని న్యాయస్థానాలు హరిజనుల వివిధదేవాలయాలలో ప్రవేశించకుండా తీర్పులు ఇచ్చియుండటంపై వీటినిగూర్చి సుప్రీం కోర్టులో పిర్యాదు చేసుకొనుటకు ఇక్కడ సమావేశమైన వివిధహరిజన సంస్థల ప్రతినిధులు నిర్ణయించుకొన్నారు.

వివిధ హరిజన సంస్థలయొక్క ఈసమావేశం అఖిలభారత హరిజన లీగ్ అధ్యక్షులుభగత్‌అమిన్‌చంద్‌కు ఈసందర్భంలో తగుదర్యల తీసుకొనుటకు అధికారాన్ని ఇచ్చినది.మహాత్మాగాంధి జన్మదినమగు అక్టోబర్ రెండవ తేదీనుండి హరిజనదేవాలయ ప్రవేశం బహిరంగస్థలములు బావుల ఉపయోగించుకొను ఉద్యమాన్ని ద్విగుణీకృతం చేయుటకు ఇందునిర్ణయంతీసుకొనబడినది.

అస్పృశ్యతా నివారణకు భారత ప్రభుత్వం అవసర దర్యల తీసుకొనునని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం ఇచ్చినప్పటికీ పలు రాష్ట్రప్రభుత్వాలు మరియు స్థానిక అధికారులు ఈవిషయమై అవసరసహాయసహకారముల ఇవ్వడంలేదని,అందువల్ల ఈ సాంఘిక అసమానత్వ నిర్మూలనకు అంతగా సాధ్యం కావడంలేదనిపేర్కొనబడినది.

దేశంలో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూలై 10

ఇండియాలో బొగ్గు ఉత్పత్తి ఏప్రిల్‌లో 3,224,408 టన్నులనుంచి మే లో 3,314,435 టన్నులకు పెరిగింది. విప్రిల్‌లో బొగ్గుగనుల నుండి 2,866,349 టన్నుల బొగ్గు టన్నుల రవాణాకాగా మే లో 2,871,114 బొగ్గు రవాణా అయింది.

మొత్తం నాటికి 3,834,408 టన్నుల బొగ్గు గనులవద్ద నిల్వఉంది.

గానుగ నూనె పరిశ్రమ

అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంచే 25 లక్షల ధన సహాయం

న్యూఢిల్లీ, జూలై 10

గానుగ నూనె పరిశ్రమను అభివృద్ధిచేయడానికి భారత ప్రభుత్వం ఒక సమగ్రమైన పథకాన్ని ఆమోదించింది. ఆపథకం క్రింద బుణాలు, గ్రాంటుల రూపంలో మొత్తం 28,75,000రూపాయలు అఖిలభారత ఖద్దరు గ్రామపరిశ్రమల అభివృద్ధి సంస్థకు మంజూరు చేయబడ్డాయి.

భారతదేశంలోనివివిధ ప్రాంతాలలోను 25 ఉత్పత్తి, ప్రదర్శన కేంద్రాలు నెలకొల్ప బడతాయి. అట్టికేంద్రాలు105యివ్వటికివనిచేస్తున్నాయి. స్థానిక సహకార సంఘాల ఆజమాయిషీక్రింద ఆ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం గల కేంద్రాలకు నిర్వహణ వ్యయం క్రింద 4,20,000 రూపాయలు, కొత్త కేంద్రాలను నెలకొల్పడానికి ఒకలక్ష రూపాయలు మంజూరు చేయబడ్డాయి.

ఈ కేంద్రాల నిర్వహణకుఅవసరమైన సిబ్బంది తయారు చేయడానికి మరొక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబడింది. అందులో చేరినవారికి స్టయిఫండుల క్రింద యివ్వడానికి 1,33,500 రూపాయల గ్రాంటులు మంజూరు చేయబడ్డాయి- నూనె గింజలను నిలవ చేయడానికి సహకార సంస్థలను, రిజిస్టరు కాబడిన సంఘాలకు సహాయం యీ సంవత్సరంకూడ కొనసాగింపబడుతుంది. అందుకుమిత్తం 10 లక్షల రూపాయలు కేటాయింప బడింది- గానుగ నూని అమ్మకంపై రిబేటు, సబ్సిడీల క్రింద 2 1/2 లక్షల రూపాయలు మంజూరు చేయబడ్డాయి. గానుగలను నెలకొల్పడానికి, ఉత్పత్తిచేయడానికి, కాపు చేయడానికి ఒక కార్యక్రమాన్ని అమలు జరపడానికి రు. 1,03,000మంజూరు చేయబడ్డాయి

కార్మికోద్యోగుల విమానాశ్రయం

ఇండోనేషియా ఇండియా విమానసర్వీసుతో ప్రాముఖ్యం పెరుగుదల

కొత్తఢిల్లీ, జూలై 10

అండమాన్ దీవులకు, నికోబార్ దీవులకు మధ్యనున్న కార్మికోద్యోగుల విమానాశ్రయ నిర్వహణ బాధ్యత ఈనెల మొదటి తేదీ నుండి భారత వైమానిక దళం స్వీకరించింది.

ఈ విమానాశ్రయం క్రిందటి ప్రపంచ యుద్ధములో బ్రిటిషు ప్రభుత్వంచేత నిర్మింపబడింది. భారత ప్రభుత్వం కోరిన వెంటనే దీనిని యిచ్చివేసే పరతులతో బ్రిటిషుప్రభుత్వం ఈ విమానాశ్రయాన్ని నెలకొల్పి ఉండెను.

ఇండియా, ఇండోనేషియాల మధ్య విమాన సర్వీసును ప్రారంభించడంవల్ల ఈ విమానాశ్రయానికి ఇప్పుడు ప్రాముఖ్యం పెరిగింది.

రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం

హైద్రాబాదు, జూలై 10

ఈమధ్య జరిగిన రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల వార్షిక సర్వసభ్య సమావేశంలో కోటాటి నారాయణ రావుగారు అధ్యక్షునిగాను బి.ఎల్.ఎన్. శాస్త్రి ఉపాధ్యక్షునిగాను ఎన్నికయినారు మిగతా కార్యవర్గం ఇట్లు:-

ఎల్.కె శంకరం కార్యదర్శి పి. అమరేందర్ సహాయకార్యదర్శి పి. ఆర్- దేశికన్ కోశాధికారి.

మేనేజింగ్ కమిటీకి ఇంకొకముగ్గురు ఎన్నికయినారు. కె. కిషోర్ దత్ గౌరవ సభ్యునిగా ఎన్నుకోబడ్డాడు.

సంతాప సమావేశం

హైద్రాబాదు, జూలై 10

సేల్స్‌టాక్సు డిపార్టుమెంటుఅధికారులు మరియు ఉద్యోగబృందపు సమావేశం నిన్న జరిగినప్పుడు ఈ శాఖఉద్యోగి కె.ఎస్. శివప్రకాశ్ రోడ్డుప్రమాదంలో మరణించడంపై సంతాపతీర్మానం ఆమోదింపబడినది.

కొత్తరకం లెక్కలయంత్రం

ఒక అమెరికన్ విమానసంస్థచే నిర్మాణం

కొత్తఢిల్లీ, జూలై 10

9,1000 కుంటిఇంజనీరులు ఏకాలిలెక్కలు తయారు చేయగలరో అంతటిలెక్కలు చేయగల నూతన యంత్రాలు రెండింటిని తయారుచేసినట్లు లాక్‌హీడ్ ఎయిర్ క్రాఫ్టు కార్పొరేషన్‌వారు ప్రకటించారు. అమెరికాలో విమానాలను తయారుచేసేకంపెనీలలోకల్లా పెద్దవాటిలో ఇదొకటి. వీరు ఏర్పాటుచేసుకున్న యంత్రం విద్యుత్ప్రేరణవల్ల పనిచేసేటటువంటిది. [ఎలక్ట్రానిక్ బ్రెయిన్]

ఈలెక్కల యంత్రాలు ఎంత శీఘ్రంగా లెక్కలుతయారు చేస్తాయో లాక్‌హీడ్ కంపెనీలెక్కల పరిశీలక శాఖాధికారిఅయిన ఫ్రాంక్ పి- కోబోర్న్ వివరించారు. పాత పద్ధతి లెక్కలయంత్రాలను ఉపయోగించి ఇంజనీరులు నమిషానికి మూడు లెక్కలు చేయగలరు. (మూడుమంజీకల్ ఆపరేషన్స్). కాని, ఈకొత్త రకం యంత్రాన్ని ఉపయోగించి నిమిషానికి 27,000 లెక్కలు చేయవచ్చు. అనగా ఇది పాతపద్ధతి లెక్కలయంత్రంకంటె 9,000 రెట్లు శీఘ్రంగా పనిచేస్తుందన్నమాట.

గౌహతిలో పారిశ్రామిక కేంద్రం

5 లక్షల ఏడువేల రుణం

న్యూఢిల్లీ, జూలై 10

గౌహతిలో ఒక పారిశ్రామిక కేంద్రాన్ని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం 5 లక్షల 7 వేల రూపాయలు అస్సాంప్రభుత్వానికి ఋణంగాయిచ్చింది.

ఆ పారిశ్రామిక కేంద్రం 40 ఎకరాల విస్తీర్ణంకలిగి వుంటుంది. అందులో 12 రకాల కుటీర, చిన్న రకం పరిశ్రమలు నెలకొల్ప బడతాయి. వడ్రంగం,కమ్మరపని ఇత్తడి పని, తోలుపనుల తయారీ, కుమ్మరం, దాసాలు, కిసుపని మొదలైనవి ఉంటాయి.

భారత సాధుసమాజ్

సలహా కమిటిస్థాపన

కొత్తఢిల్లీ జూలై 10

కేంద్రప్లానింగ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా అధ్యక్షతన భారత సాధుసమాజ్ సలహాకమిటి ఏర్పడబడినది.

శ్రీ బంధాజగదీశ్ ప్రసాద్ అగర్వాల్‌ను సెక్రటరీగాను బ్రిక్‌కిషన్ దండివాలాను కోశాధికారిగాను నియమించినారు సాధుసమాజ్ నిర్వహణలో తగునలహాల ఇవ్వడం ఆర్థికయానాన్ని చేయడమే ఈకమిటీపని.

దీని బాధ్యతలు వీరు:- హరిబాబు ఉపాధ్యాయజాగుల్ కిశోర్ బిర్లా కిషన్‌ప్రసాద్ కార్యదర్శి భారత్ సాధుసమాజ్ చంద్రభాణశర్మ శ్రీమతి మదాలసా అగర్‌వాల్, హరికిషన్ అగర్‌వాల్ (బొంబాయి) నిహాల్‌సింగ్ ఎం.పి-

సైనికసిబ్బందికి బహూకరణలు

న్యూఢిల్లీ, జూలై 10

భారత సైనికదళ ఉద్యోగులు ఒకప్రాంతంనుంచి మరొకప్రాంతానికిబదిలీచేయబడినప్పుడుగాని ఉన్నత పదవిలోకి వెళ్ళినప్పుడుగాని వారికి బహుమానాలు యివ్వరాదని సైనికశాఖ నేడొక ఉత్తరువు పంపింది. వారు ఉద్యోగంనుంచి పూర్తిగావిరమించినప్పుడుమాత్రం స్వల్పబహుమానాలు ఇవ్వవచ్చునని, అదైనా స్వచ్ఛందంగా ఎవరంతటివారు యిస్తేనేతప్ప బలవంతంగా డబ్బు వసూలుచేయరాదని ఈఉత్తరువులో పేర్కొనబడింది.

ఖమ్మంలో దొంగతనాలు

ఖమ్మం, జూలై 10

ఖమ్మంలో ఈమధ్య దొంగతనాలు హెచ్చిపోయినవి. నాల్గవతేదీ రాత్రి జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో దొంగలుజొరబడి క్యాష్ బాక్స్‌ను మరికొన్ని వస్తువులను ఎత్తుకొనిపోయారు. ఆఫీసుకార్యాలను నష్టంచేశారు. ఈసమాచారం అందగానే పోలీసులుపెద్ద దర్యాప్తును ప్రారంభించారు.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

గురువారం, జూలై 12

ఉ॥ 6-50,సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 కేటి కార్యక్రమ వివరణ బి.పి.వెంకటేశన్ 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 భజన్, గీత్ 8 45 బి. రామ్ సింగ్: భజనలు బాలైరవి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శాస్త్రీయ సంగీత్ (భ), ఖాన్ సాహెబ్ అబ్దుల్ కరీమ్ ఖాన్ రసూలన్ ఖాయ్ బర్‌కత్ అలీ ఖాన్ నిర్మలా ఖాయ్ 12-50 మ-వా, 1-00 శ్రీ సంసార్ 1-45 వేణువు (భ), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలల కార్యక్రమము 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎమ్. ఎస్. రామారావు (భ), 5 40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 అంబాదాస్ ఆప్టే: ఖయాల్ 6-15 బి- రామ్‌సింగ్: ఖయాల్ 6-30 గ్రామసీమ (స్త్రీలకు) పాడి పంట పశువుల పెంపకం పాడి పంటలు మార్కెటింగ్ వార్తలు, అభివృద్ధి పథకాలు బజారు ధరలు, వాతావరణము శిరోమణి రామాయణ పఠనము గీతావళి (భ), ఆరోగ్య విషయమున సూచనలు. దర్శనరక్షణ ప్రసంగము 7-00 తె-వా, 7-15 గ్రామసీమ రంగుల రాట్నం కపోతరాజు, చిత్ర గ్రీవుడు కథలు (పిల్లలకు ఉపదేశమునుండి) మొద్దబ్బాయి సంగీతం (భ), ఇది మీకుతెలుసునా? 7-30 ప్రసంగం 7-45 మీఉత్తరాలకు జవాబులు 7-50 సింగరాజు సూర్యనారాయణరాజు 8-30 ప్రసార్ గీత్ (ఢిల్లీనుండిరిలే)9-00ఆం-వా, (ఎ.ఐ.) 9-45 ఉ-వా, 9-30 యాంత్రిక పుస్తకగతి: నాగార్జునకొండ, అమరావతి గుమ్మిడుదురు, బుగ్గయ్య పేట శబ్ద చిత్రం (విజయవాడనుండి రిలే) 9-50 సింగరాజు సూర్యనారాయణ రాజు 10-00 హీరాబాయ్ బరోడేకర్ (భ), 10-30 ప్రసార సమాప్తి.

కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ డైరెక్టొరేట్ కార్యాలయంలో 7వ తేదీన వనమహోత్సవం జరిగింది జాయింట్ సెక్రటరీ డా॥ ఆర్-బి రావుగారు ఒక మొక్కను కాంపౌండులో నాటారు.

వాడవేర్యువ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

లిసెన్సు నం. 4941

(కల్లాడురోడ్డు)

మాయిద్రాబాద్ 10 7-1956

120 కేజీల బల్లా ఒక్కంటికి

కొడుకుబియ్యం కొ॥	47-0-0 50-0-0
కొడుకుబియ్యం సా॥	
సాంబల్లు కొ॥	51-0-0 53-0-0
సాంబల్లు సా॥	
సాంబల్లు కొ॥	58-0-0 60-0-0
సూకలు	34-0-0 40-0-0
వరంగల్ సాం॥ కొ॥	60-0-0 62-0-0
కందులు పెద్దవి	44-0-0 46-8-0
కందులు చిన్నవి	39-8-0 40-0-0
మినుములు	54-0-0 60-0-0
లంకలు	37-0-0 37-8-0
పెసలు	39-8-0 40-8 0
శెనగలు	32-0-0 35-8-0
తెల్లజొన్నలు	45-0-0 52-0-0
పచ్చజొన్నలు	36-0-0 38-0-0
మిరపకాయలు	170-0-0 240-0-0
దొడ్డుమిర్చి	180-0-0 195-0-0
పసుపు	90-0-0 108-0-0
పెనక్కు	40-0-0 43-8-0
ఉల్లిగడ్డ కొత్తది	12-0-0 13-8-0
వింతపండు కొ॥	48 0-0 57-0-0
కుసుమలు	44-0-0 46-0-0
నెల్లనువ్వులు	95-0-0 115-0-0
ఇలాతివలుకు (సం॥ 1. 8)	54-0-0
తోడన శక్కరి (సం॥ 1 8)	93-8-0
ఆముదాలు	50-8-0 51-0-0
పెద్దకందిపప్పు	60-0-0
చిన్నకందిపప్పు	54-8-0
శనపప్పు	50-0-0 51 0-0
పెసరపప్పు	58-0-0 60-0-0
మినుపపప్పు	85-0-0 86 0-0
లంకపిండి	46-0-0
ధనియాలు	75-0-0 76-14-0
ఆవాలు	69-6-0 71-2-0
పులవలు	22-8-0 23-0-0

12 శేర్ల మణుము

అల్లం	7 0-0 8-0-0
నెల్లిగడ్డ	5-0-0 7-0-0
పల్కునూని	14-12-0
ఆలుగడ్డ	5 12-0

40 శేర్ల మణుము

పెయ్యి	110-0-0 120-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

హిందూదేశము ఉత్పత్తి చేయగల ఉత్కృష్టము

ప్రభాత్ ప్రొడక్ట్సు కంపెని

నోబుల్ చెంబర్స్, పార్కిబజార్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి.

దగ్గవద్దు కాని నవ్వు



దగ్గుపనిశమునకు ప్రత్యేకింపబడిన భేషధము

సోలాటిన్

గొంతు, కపిజిత్తులను రక్షించును

అహ్మద్ అండ్ కంపెని డిస్ట్రిబ్యూటర్స్ హామదర్శ రవాణానిమిత్తం ప్రొప్రైటర్స్

నేటి రాత్రి 10వ సంయుక్త వారము నేటి రాత్రి

రాజ్యం పిక్చర్స్ వారి 'హరిశ్చంద్ర'

[తెలుగు]

తా॥ లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి,సూరిబాబు, సూర్యకాంతం, కుచలకుమారి.

ప్రొడ్యూసర్: శ్రీమతి లక్ష్మీరాజ్యం. డైరెక్షన్: జంపన. M,A.B.E D.

సాగర్ ప్యారడైజ్ మార్కండేయ

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

(Cima) [ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.]

18వ సంయుక్త వారం

ఏ. వి. యమ్. వారి

"భాయి భాయి"

తా॥ అశోకకుమార్, నిరూపరాయ్, కిషోర్‌కుమార్.

ప్రభాత్ అజంతా

(సిల్వర్ స్క్రీన్)

హైద్రాబాదు. సికింద్రాబాదు

(Trupix.) కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ సమర్పించు

"దేవదాస్"

తా॥ దిలీప్‌కుమార్, వైజయంతిమాల, సుచిత్రసేన్.

మినర్వా స్టేట్

సికింద్రాబాద్. హైద్రాబాదు.

(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.



కిర్లోస్కర్

"కల్యాణ్"

విద్యుచ్ఛక్తి డిస్ట్రిబ్యూటర్ వ్యాపారస్థులకు మరియు నూనె ఫ్యాక్టరీలకు పేరుగలిగిన పొట్టు తీయుటలోను మరియు గంటకు 75/80 బస్తాల కాయలను నూనె తీయుటలోను మంచిఉపయోగము.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్‌వాడి సౌత్ సతారా

సాంఘిక సంక్షేమ సమాచార లేఖ

యువజన సంక్షేమ కార్యక్రమాలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రూపొందించిన జాతీయ సంక్షేమ పథకాలలో యువజనసంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా పేర్కొనదగినవి. తొలి ప్రణాళిక కింద జాతీయ నిర్మాణ కార్యకలాపాలలో యువకులు పాల్గొనడం కోసమని 1 కోటి రూ. కేటాయించబడింది, ఇలా ప్రారంభమైన యువజన కార్యక్రమాలు అప్పుడే పెద్దఎత్తునవేగంగా కొనసాగించబడుతున్నాయి. యువజన సంక్షేమ కార్యక్రమాలలో ముఖ్యమైన అంశాలు, యువజనసంక్షేమ శిబిరాలను నెలకొల్పడం విద్యార్థులచేత పనిపాటలు చేయించడం. తొలిప్రణాళికకింద కేటాయించిన 1 కోటిలో 3 వంతులు వీటికోసమే ప్రత్యేకించబడింది; పోగా మిగతా 1 వంతు విద్యాసంస్థల పరిసరాలలో విద్యార్థులు కేళీకుటీరులు, బహిరంగ నాట్యరంగాలు నిర్మించుకోడానికి ఉపయోగించబడింది.

1955 వ సంవత్సరాంతంలోగా 900 శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది; మొత్తం సుమారు 100,000 యువకులు కాలవలు, రోడ్లు నిర్మాణం, కట్టడాలు, చెరువుల మరమ్మతులు, మురికివాడల నిర్మూలనం, పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలలో క్రీడా సదస్సుల బహిరంగ నాటక రంగాల నిర్మాణానికి గ్రాంట్లు మంజూరు చేయబడ్డాయి. వీటి నిర్మాణ వ్యయంలో కనీసం నాలుగోవంతు ఆయాసంస్థలే భరించవలసిఉంటుందనీ, విద్యార్థులు ప్రాజెక్టు నిర్వహణకు తగినంత శ్రమదానంచెయ్యాలనీ నిబంధించబడింది.

ఇతర కార్యకలాపాలు

భారతసేవక సమాజం దానిఅనుబంధ సంస్థ ఉయిస్ భారత యువక సమాజం ద్వారా అనేక యువజన సంక్షేమ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈయువకసమాజానుమారు 500 యువజన, విద్యార్థి శిబిరాలను ఏర్పాటు చేసింది. వీటిలో 40,000 మంది యువకులు పాల్గొన్నారు.

భారత్ స్కౌట్లు, గైడ్లు అనే మరో ప్రముఖ యువజన సంస్థలో, 4,38,465 మంది స్కౌట్లు, 68,118 మంది బాలికా గైడ్లు ఉన్నారు. జాతీయవిద్యార్థిసైనికదళం, సహాయ; సైనిక విద్యార్థి దళం కార్యకలాపాలు కూడా ప్రధాన ప్రణాళికాలాలంలో ఎంతో అభివృద్ధిచెందాయి ఇందులో మొదటిదానిబలగంఇప్పుడు 118,000; రెండవదాని బలగం బాలికలతో సహా 7,50,000. అటల అభివృద్ధికోసం జాతీయ వ్యాయామ శాలలను నెలకొల్పడం, యువజన నాయకత్వం, శిక్షణ శిబిరాలు, యువజన హాస్టళ్ళు మొదలైన వాటి ద్వారా యువజన సంక్షేమ కార్యకలాపాలను ప్రోత్సహించడంకూడా రెండవ ప్రణాళికలోని ముఖ్యాంశాలు.

గ్రామీణ గృహ నిర్మాణ పథకాలు

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే సాంఘికసంక్షేమ కార్యకలాపాలలో, వెనుకబడిన వర్గాల గృహ నిర్మాణానికి ప్రముఖస్థానం ఇవ్వబడింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మొత్తం 8 కోట్ల 40 లక్షల గృహాలలో పునర్నిర్మించవలసినవీ, పూర్తిగా మరమ్మతు చేయించవలసినవే చాలా ఎక్కువ. షెడ్యూల్డు తరగతులు, ఇతర వెనుకబడిన తరగతులు, పేదలు నివసించే ప్రాంతాలలో నమ్మకం, మురికి చెప్పక్కర్లేదు.

ప్రతి గ్రామంలోనూ విశాలమైన వీధులూ, మురుగు కాల్వలూ, ఆటస్థలాలు, సమాజ భవనాలూ నిర్మించడానికి ఏర్పాట్లు చేసేదంతోపాటు, ఇళ్ళు ఎక్కువగా కట్టేట్టు చూడాలనీ, ఇందుకుకొంటనే కాకపోయినా మరికొంత కాలానికైనా ప్రతి గ్రామమూ ఒక పథకం రూపొందించుకోవాలనీ ప్లానింగు కమిషను సూచించింది. ధనిక కుటుంబాలకు యీ సౌకర్యాలలో వీలుకొన్ని ఉన్నప్పటికీ, అధిక సంఖ్యాకులు గాలి వెలుతురుకు కూడా నోచుకోకుండా మురికి కూపాలలో మగ్గుతున్నారు. గ్రామాలలో మరుగుదొడ్లు కట్టించడం ముఖ్యావసరంగా భావించబడుతోంది.

గృహ నిర్మాణం

ద్వితీయ ప్రణాళికకింద గ్రామీణ గృహ వసతి అభివృద్ధి కార్యక్రమం పొంతన లేని ఒక ప్రత్యేక కార్యక్రమంగా కాక, సమగ్రమైన గ్రామీణపునర్నిర్మాణ కార్యక్రమంలో అంతర్భాగంగా పరిగణించబడుతోంది. తొలి ప్రణాళికలో సాధించిన ఫలితాలు ముదావహంగా ఉన్నాయి. ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి 50,000 మరుగుదొడ్లు, 16 మైళ్ల పొడవున మురుగు కాల్వలు, 20,000 బావులు నిర్మించబడ్డాయి. 34,000 బావులలో పూడిక తీయబడింది. 29,000 ఇళ్ళు కొత్తగా నిర్మించబడ్డాయి; సుమారు అంతే సంఖ్యగల ఇళ్ళు మరమ్మతు చేయబడ్డాయి. గృహనిర్మాణ కార్యక్రమాలను కొనసాగించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సన్నిహితంగా అన్యోన్యం సహకరించుకొంటున్నాయి.

శరణార్థుల పునరుదరణ

తూర్పువల్చను పాకిస్తాన్‌లనుండి ఇండియాకు నిరంతరాయంగా వచ్చిపడిన శరణార్థుల పునరుద్ధరణ దేశ విభజనానంతరం భారత ప్రభుత్వం నిర్వహించిన మహత్తర కార్యాలయాలలో ఒకటి. కొన్ని చిల్లరసమస్యలు యింకా మిగిలిఉన్నా, యీ కార్యక్రమం మొత్తంమీద జయప్రదంగా నిర్వహించబడిందనే చెప్పవచ్చును.

తొలి ప్రణాళిక పూర్తి అయ్యేలోగా, పశ్చిమ పాకిస్తాన్ నుండి వచ్చిన 23 లక్షల మంది శరణార్థులకు భూములు పంచిపెట్టడం, ఋణాలు, విశాలాలు మంజూరు చెయ్యడం జరిగింది. పట్టణప్రాంతాలలో 12 లక్షల మందికి ఇండియా నుంచి పాకిస్తాన్‌కు తరలిపోయిన వారి కాలూకు ఇళ్ళు కేటాయించబడ్డాయి. మరో 10 లక్షల మందికి కొత్తగా 200,000 ఇళ్ళుకట్టి వాటిలో వసతి కల్పించబడింది.

తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన 38 లక్షల 70 వేల శరణార్థులలో సుమారు 3,88,000 కుటుంబాలకు వ్యవసాయమూ, తత్సంబంధమైన వృత్తులు కల్పించబడ్డాయి. ప్రభుత్వ ఋణాల సహాయంతో, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సుమారు 3,52,000 ఇళ్ళు నిర్మించబడ్డాయి. వృత్తిశిక్షణ వ్యాపారానికి ఋణాలు ఉచితవేతనాలు, విద్యార్థి వేతనాలు మొదలైనవిమంజూరుచేయబడ్డాయి.

ఆర్థిక పునరుద్ధరణ శాఖవారు ద్వితీయ ప్రణాళికకింద శరణార్థులకు ఋణాల నిమిత్తం 4.5 కోట్లు కేటాయించారు. ఇతర విశాలుగా పునరుద్ధరణ కార్యక్రమాలు సాగించే నిమిత్తం 85.5 కోట్లు కేటాయించబడింది. కేటాయించిన మొత్తంలో అధికభాగం అంటే, సుమారు 66.8 కోట్లు, తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థుల పునరుద్ధరణకు ఉద్దేశించబడింది.

శిక్షానంతర సంరక్షణ కార్యక్రమాలు

ముద్రాసు సాంఘిక సేవా పాఠశాలలో సాంఘిక నైతిక పారిశుద్ధ్య కార్యక్రమాల శిక్షణ తరగతిని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు ఇటీవల ప్రారంభం చేశారు. దీనిలో స్త్రీల పునరుద్ధరణ, శిక్షానంతరం 70 రక్షణ కార్యక్రమాల నిర్వహణలో మరొక అడుగు ముందుకు వేసినట్లయింది. ఢిల్లీ సాంఘిక సేవా పాఠశాలలో శిక్షానంతర సంరక్షణ కార్యక్రమాలలో శిక్షణ యివ్వడానికి మరొకతరగతి ప్రారంభించబడుతోంది.

200 మంది స్త్రీలతోసహా మొత్తం 45 మంది అభ్యర్థులు యీ పాఠశాలల్లో ఒక విడాదిపాటు స్వల్పకాలిక శిక్షణ పొందుతారు. ఆతర్వాత వారు వివిధ రాష్ట్రాలలోని శిక్షానంతర సంరక్షణ గృహాలకు, జిల్లా సదనాలకు నిర్వాహకులుగా నియమించబడతారు. ఈసంరక్షణ గృహాలలో లేదా జిల్లా, సదనాలలో ముఖ్యంగా వృత్తి విద్య నేర్పబడుతుంది.

వచ్చే 3 ఏళ్ళలో 15 రాష్ట్రాలలో 80 శిక్షానంతర సంరక్షణ గృహాలు, కేంద్ర పరిపాలిత ప్రాంతాలలో మరో 5 గృహాలు నెలకొల్పబడతాయి.

రెండవప్రణాళికకింద నెలకొల్పబడుతున్న గృహాలు, జిల్లా సదనాలలో మూడవవంతు తొలిసంవత్సరంలోనే ఏర్పాటు చేయబడతాయి. ఈ సంస్థలకయ్యే ఖర్చులో కొంత దేశీయాంగ శాఖ, తక్కింది రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. రాష్ట్రప్రభుత్వాలు నియమించే మానేజింగ్ కమిటీలద్వారా యీగృహాలనిర్వహించబడతాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సభ్యులను నామినేటు చేస్తాయి. నిర్వాహణోద్యోగుల శిక్షణకయ్యే ఖర్చును కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి పెట్టుకుంటుంది.

పైజెప్పిన పాఠశాలలలో వచ్చే ఏడు, ఆ పైఏడు మరికొంత మంది అభ్యర్థులను చేర్చుకోనివారికి రెండేళ్ళపూర్తి శిక్షణయివ్వడమౌతుంది.

బొగ్గు ఎగుమతులపై కంట్రోళ్ళు లేవు

న్యూఢిల్లీ, జూలై 10

బొగ్గు ఎగుమతులపై ప్రభుత్వం విధించిన తక్కంట్రోళ్ళు ఏవీ విధించడం లేదనీగనులవద్దబొగ్గుధర మాత్రంచట్టరీత్యా నిర్ణయించడం జరుగుతోందనీ వివిధరకాల బొగ్గు ఎగుమతులకు సంబంధించిన నిబంధనలను బాగా సడలించడమే కాక, లైసెన్సులుమంజూరుచేసే విధానం కూడా సులభతరం చేయడం జరిగిందనీ నేడొక పత్రికా ప్రకటనలోవివరించబడింది.

చేనేత పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు

గతమూడేండ్లలో సాధించిన అభివృద్ధి ప్రశంస

గుల్బర్గా, జూలై 10

"హైద్రాబాదు రాష్ట్రంలో చేనేత పరిశ్రమకుఉజ్వల భవిష్యత్తు కలదు. 90 శాతముకంటేపైగా సహకార ఉద్యమంలోకివచ్చారు. గడచిన మూడు సంవత్సరాలలోతీరంగమందుచాలా అభివృద్ధి సాధింపబడినది" అని వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ విరూపాక్షప్ప ఇక్కడఅన్నారు. ఈ నెల 5 వ తేదీనుండి 7 వ తేదీవరకు విరూపాక్షప్ప ఈజిల్లాలో పర్యటించారు.

మండెర్గారోడ్ వద్ద వాణిజ్యపరిశ్రమల ఉపమంత్రివసతిగృహోత్సవంలో పాల్గొన్నారు. యాద్గీర్ వద్ద గుర్‌మట్కాల్ చేనేత కార్మికసహకార సంస్థయొక్క వస్త్రవిక్రయశాలకు ప్రారంభోత్సవం జరిపారు.

జూలై 6 వ తేదీన సాగర్ వద్ద చేనేత కార్మిక సహకార సంస్థకు ప్రారంభోత్సవం చేశారు. యాద్గీర్ జాతీయ సంక్షేమ విస్తరణ బ్లాకులోని పెక్కు గ్రామాలచూచారు. భీమనూర్ వద్ద కాంటూరు ఆనకట్టకు ప్రారంభోత్సవం మందర్గవద్ద ఇంకొక ఆనకట్టకు శంకుస్థాపనవీరికరకమాలాలలోనే జరిగినవి. తాన్సల్‌లో ఒక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. అభివృద్ధిపనులలో ఎక్కువ ఆసక్తిని కనబరచి ప్రజల సహకారాన్ని పొందుతున్న ఎస్. పురాణిక్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను శ్రీవిరూపాక్షప్ప అభినందించారు. సమాజసేవాన కార్యక్రమాల ప్రాధాన్యాన్ని ప్రజలు గుర్తించాలని వాటివల్ల పూర్తిలాభాన్ని పొందాలని అన్నారు.

ఇందూర్ ఆర్టు అండ్ సైన్స్ కళాశాల

నిజామాబాద్, జూలై 10

కొత్తగా ప్రారంభించబడిన ఇందూర్ ఆర్టు మరియు సైన్సుకళాశాల మేనేజిమెంటు దీని పేరును రూపాయలు 50 వేల విరాళాన్నిచ్చి బాగ్దానంచేసినవారుతమవాగ్దానాన్ని పూర్తిచేసుకొనగానే మార్చుటకుసిద్ధపరచినదని తెలుస్తున్నది. ఈకళాశాల అధ్యాపక బృందం ఈవరకే సెలక్టు చేసుకోబడినది. ఉస్మానియా విశ్వవిద్యాలయంచే నియోగించబడిన ప్రిన్సిపాల్ పి.ఎల్-ఎన్. శర్మ ప్రిన్సిపాల్‌గా కళాశాల భారాన్నితీసుకొన్నారు. తరగతులు వచ్చే సోమవారంనుండి ప్రారంభం కాగలవు. ఇందు విద్యార్థులకు ప్రవేశము మాత్రము వచ్చే ఈనెల 30 వ తేదీ వరకు ఉంటుంది.

డి. ఎమ్. శంకర్ రావు కన్వీనర్‌గా భారత సేవక సమాజ కార్యాలిక కమిటీ ఒకటి చుడిబజారులో ఏర్పరచబడినది.

హమాలీల సమస్యలు

వర్తకులు అన్యాయంచేస్తున్నారని వివరణ

సికింద్రాబాద్, జూలై 10

మోండాబజారు హమాలీలయూనియన్ సర్వసభ్య సమావేశం ఈ మధ్య శ్రీ జె. వెంకటేశం ఎం.ఎల్.ఎ. అధ్యక్షతన జరిగినప్పుడు దీని ప్రధానకార్యదర్శి నూకల సత్యనారాయణమూర్తి హమాలీల దిమాండ్లను పేర్కొన్నారు. వీటిని బ్యాపారస్తులు అంగీకరించలేదని తెలిసారు హమాలీలకు ఇచ్చేకూలీలు షెడ్యూల్డు లిస్టులఅనుసరించి ! ఉండాలని బి.జి.లో ఇవ్వాలని ఒక తీర్మానంకూడా చేయబడినది.

హమాలీలకు రావలసిన కూలీని కొనుగోలుదార్లనుండి వర్తకులు సరిగా వసూలుచేస్తూ వారికి స్వల్పకూలీని ఇవ్వడం ఇక సహింపబడబోదని ఉద్ఘాటింపడనుయినది ఈ సమావేశంలో, హమాలీల న్యాయమైన కోర్కెలన్నింటిని వర్తకులు అంగీకరించాలని ఈ విషయంలో జాప్యంచేయగూడదని కోరబడినది. హమాలీలకు రావలసిన కూలీ రోజుకు దాదాపు నాలుగురూపాయిలవరకు ఉండగా కొందరు దానినివసూలుచేసి దిగుమింగడం హమాలీలకు రూపాయి వస్తేందుఅణాలు లేక రెండురూపాయలముట్టచెప్పడం పరిపాటిపద్ధతి కాదని తెలుపబడినది.

జూనియర్ సెక్రెటరీ పరీక్షలు

హయిద్రాబాదు, జూలై 10

జూనియర్ సెక్రెటరీ పరీక్షల గురించి ఒక పోటీదారుడు మాకిలా వ్రాస్తున్నారు:

"శ్రీ జగన్నాథంగారు 10-7-56 తేదీన పై విషయంపట్ల మీ పత్రికా ముఖమున వెల్లడించిన అభిప్రాయములో నేను ఏకీభవిస్తాను. వ్యాసం తెలుగులో వ్రాయాలో లేక ఇంగ్లీషులో వ్రాయాలో అన్న విషయం ముందుగా పోటీదారులకు సూచించకపోవడం సర్వీసు కమీషన్ వారిపొరపాటనుటలో సందేహం యేమాత్రం లేదు. ఒక విషయాన్ని గురించిపోటీ జరుపదలచినపుడు ఆ విషయానికి సంబంధించిన వివరాలన్నింటినీ ముందుగానే పోటీదారులకు తెలియజేయడం యెంతైనా అవసరం. ఆ మాదిరి జరుపక తీరాసమయానికి ఇదిగో మీరిట్లాచేయాలి అనడం సరుఁజనం కాదు.

అసలు యీ జూనియర్ సెక్రెటరీల గొడవ తికమకలుగా ఆరంభమైంది. మామూలు వ్యాపార సంస్థలు యేదైనా పోస్టుఖాళీ అయినప్పుడు దరఖాస్తులు కోరుమాదిరి లోకల్ సెల్ఫు గవర్నమెంటు వారు యీ పోస్టులకొరకు దరఖాస్తులు కోరారు. వారి అభిప్రాయాన్నిబట్టి చూస్తే అసలు యీ పోస్టులకొరకు అధిక సంఖ్యలో దరఖాస్తులురావని యేకొద్ది మందోవస్తారని సులభంగా 'కంభకోణం' చేయవచ్చునని అయి వుంటుంది! కాని తీరా చూస్తే దాదాపు ఆరు వందలకు పైగా దరఖాస్తులు వచ్చాయి! ఇంటర్వ్యూకుగాను నియమిత తేదీన హాజరైన యీ వందలాది పట్టభద్రులను చూచి సంబంధితాధికారులు తికమకపడి, ఒక గంట గడియపేనుకున్న గడిలో మంతనాలు నల్పుకొని-ఆఖరుకు ఈ విషయాన్ని సి-యస్-సి-కి లిఖరు చేశారు. పోటీ పరీక్ష జరుపబడుతుంది. అని మెల్లగా అన్నారు.

సర్వీసు కమీషన్ వారు పరీక్ష జరిపారు. వారు జరిపిన పరీక్షా విధానాన్ని గురించి నేనేమీ అనదల్చుకోలేదు. కాని శ్రీ జగన్నాథం గారన్నట్టు కైంకర్యం జరగకుండా సర్వీసు కమిషన్ వారు తగు జాగ్రత్తగా చూడాలి! నేను రోజూ యెన్నో వార్తలు వింటున్నాను! యీ పోస్టుకొరకు వలుకుబడిగల వారందరూ చేయిజేసుకుంటూ వున్నారన్న పదంతి ప్రచారంలోవుంది. కాని సర్వీసు కమీషన్ వారిపట్ల నాకున్న విశ్వాసాన్నిబట్టి వారి చేతులలోకి యీలాంటి విషయాలు వచ్చిన తరువాత నపోటిజం-ఫేవరిటిజం మొదలగు వాటికి అవకాశముండకుండా చేస్తారని అనుకుంటా.

సర్వీసు కమీషన్ వారు తెలివితేటలను అనుభవాన్నిగల వ్యక్తులతో పోటీదారులనుండి సెలక్టు చేస్తారని సిఫారసులకు అమ్ముడుపోరనినేనాశిస్తా."

రోజ్ బిస్కెట్ ఫ్యాక్టరీ నిర్వహణ

నూతన యజమాని ఉదారమైన నిర్ణయాలకు ఐ.ఎన్.టి.యు.సి. ప్రశంస

హైద్రాబాద్, జూలై 10

రోజ్‌బిస్కెట్ ఫ్యాక్టరీకి బోయే యజమాని దేవీదయాల్ మూర్వారాష్ట్ర ఐ-ఎన్-టి-యు-సి. అధ్యక్షులు జి- అంజయ్యకు వ్రాసిన లేఖలో కొత్తఢిల్లీలోని చీఫ్ సెటిల్‌మెంట్ కమీషనర్ తమకు ఈ ఫ్యాక్టరీ అమ్మకాన్ని మంజూరు చేశారని దీని ఉద్యోగుల వేతనాల సమానమైన ఐ.జి.లో ఇవ్వగలవని తెలిపారు. ఇంకా వీరు ఫ్యాక్టరీ ఆదాయంలో నాల్గవభాగంతీసి వేరే పెట్టబడగలదని అది రెండేండ్లకొకమారు ఉద్యోగులకు పంచబడగలదని ఏదైనా ఒక బ్యాంకులో ప్రతి కార్మికునిపేర ఒక అకౌంటును తెరచి దానిలో ఈ మొత్తాన్ని జమకట్టడ మవుతుందని, ఫ్యాక్టరీ నిర్వహణలో ఎన్నుకొనబడిన కార్మిక ప్రతినిధి ఒకరికి అవకాశం ఇవ్వబడగలదని ఇలను ఫ్యాక్టరీ లెక్కల పరిశీలింప వచ్చునని తెలిపారు తమ లేఖలో.

ఈ వివరాలను ఐ- ఎన్- టి- యు-సి- ఒక ప్రెస్‌నోట్‌లో తెలుపుతూ శ్రీ దేవదయాల్ నిర్ణయాలు చాలా ఉదారంగా ఉన్నాయని పేర్కొనబడినది.

సిద్దిపేట కళాశాల

దాతల విరాళాలు

మెదక్, జూలై 10

సిద్దిపేటలో కళాశాల స్థాపనార్థం మర్పడగ గ్రామనివాసి, శ్రీ రాజిరెడ్డిగారు రూ॥ 10,000 వేలు విలువ చేయు మూడెకరాల దానం చేశారు. అదే గ్రామ నివాసియైన మరొక దాత శ్రీ నత్యనారాయణ రెడ్డిగారు కాలేజీకొరకు రూ॥ 2,000 విలువ చేయు నాలుగెకరాల మూగాణి దానం చేశారు. సిద్దిపేటనివాసియగు శ్రీ యస్. యాదగిరి నిర్మింపబడు కాలేజీ భవనంలో ఒక గది కట్టించుటకు బాగ్దానం చేసి ప్రస్తుతం వేయి రూపాయలకు ఒక చెక్కును బాగ్దాని ఇచ్చారు.

...—

పి. సి- సి- కార్యవర్గ సమావేశం

హైద్రాబాదు, జూలై 10

జూలై 17 తేదీన సమావేశం కానున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం జె. వి. నరసింగరావు జూలై 16 నాడు ప్రయాణమై ఢిల్లీ పోతున్నందున వాయిదా పడినట్లు తెలుస్తున్నది.

చట్టబద్ధంగా ఆయుర్వేదాభివృద్ధి

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద ప్రచారసంఘం తీర్మానాలు

నూజివీడు జూలై 9

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద ప్రచారసంఘ సర్వ సభ్య సమావేశము నిన్న సాయంత్రం సంఘ కార్యాలయములో ఆయుర్వేద వైద్య విద్యాక్ పోగుల శంకరరావు (ఎ. ఆర్. ఏ. సి.) అధ్యక్షతన జరిగెను.

రసాచార్య పండిత చిలుకుల సత్యనారాయణ శాస్త్రిగారు సభా ప్రారంభమును గావించుతూ "ఆయుర్వేదము భారతీయవైద్యాలలో ప్రధానమైంది. అంతేకాదు అది గ్రామీణ వైద్యం, ఇంకా పేదలవైద్యం- అల్లోపతి వైద్య విధానం బహుళ ప్రచారంలోయున్న యీ రోజులలోనూడ ఇంగ్లీషు డాక్టర్లు గ్రామాలకు అందుబాటులో లేరు- ఒక వేళ వున్నా పేదలు వారి వైద్యం భరించ రానంత ప్రియంగా వుంది. తత్కారణంగానే గ్రామాలకు సామాన్య ప్రజానీకానికి చౌకగా వైద్య సౌకర్యాలు లభింప జేయటానికి ప్రభుత్వాలుగూడా ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఇది సంతోషకరం- యే వైద్యాని కున్న గొప్పతనాలు ఆ వైద్యానికే వున్నాయి. కాబట్టి వైద్యం యేదైనా ప్రజల కుపయోగపడడం ప్రధానం. ఆయుర్వేదము చౌక మాత్రమే కాకుండా ప్రతి ప్రతి ఒక్కరికీ సుఖకరైంది గూడా. అందుకే యీ వైద్యం అభివృద్ధి చెందాలి. అని అన్నారు.

తదుపరి ఆయుర్వేద వైద్యమును చట్టబద్ధము చేసి పునరుద్ధరించి జాతీయారోగ్యాభి వృద్ధికి ప్రాతివదికలు చేయుటకు సంకల్పించిన ఆంధ్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద ప్రచార సంఘ పక్షమున కృతజ్ఞత వెల్లడించుచునూ ఆయుర్వేద, ప్రకృతి, యూనానీలు, వేరే విధానాలు కావనియు ఆంధ్ర శాసనసభలో ప్రవేశ పెట్టగలదని తలంచ బడుచున్న ఆంధ్ర ఆయుర్వేద, హెూమియోపతి వైద్యాల రిజిస్ట్రేషన్ చట్టానికి (1956) సంబంధించిన చిత్తు బిల్లును ప్రవీణుల సంఘము, ఆంధ్ర ఆయుర్వేద పరిషత్, ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి వార్ల సవరణలతో ఆమోదించాలనియు ఆయుర్వేద కళాశాలను ప్రభుత్వము యేర్పరచక పోవడం మిగుల అన్యాయమనియు, ప్రయివేటు ఆయుర్వేద కళాశాలలనైనా గ్రాంట్సునిచ్చి ప్రోత్సహించాలనియు ఎ- బి- సి- క్లాసులను రద్దు పర్చాలనియు రాష్ట్రానికైనా ఒక ఆయుర్వేద అస్పత్రిని యేర్పాటు జేయాలనియు ఆయుర్వేదౌషధ కర్మాగారమును ప్రభుత్వమే నడపాలనియు ఆయుర్వేద పరిశ్రమకు సముగ్ర శాసనాన్ని రూపొందించి అమలు జరుపాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానములు చేయబడినవి.

దేశీయ వైద్య బిల్లును గురించి సవరణలు ఆంధ్ర ప్రభుత్వమునకు అందజేయుటకు ఒక రాయబార కమిటీని నియామకం చేశారు.

కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు ప్రతినిధుల నియామకం

సామాన్య జనానికి ఎన్నికల విజ్ఞానం కలుగజేయాలని శ్రీలాల్‌బహద్దర్ శాస్త్రి

న్యూఢిల్లీ, జూలై 10

రానున్న జనరల్ ఎన్నికలకార్యనిర్వహణార్థం అధిష్ఠాన వర్గంచేనియమింపబడిన కేంద్ర ప్లానింగ్‌మంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకొక సూచన చేస్తూ ఆయాసంఘాలు తమ ప్రాంతాల ఓటర్ల పట్టీలను పరీక్షించడానికి చిన్న కమిటీలను నియమించవలసిందిగా ఆదేశించారు.

శ్రీలాల్ బహద్దర్ శాస్త్రిగారు పైనర్కొన్నవారును ప్రదేశ్ కాంగ్రెస సంఘాలకు రాష్ట్ర కాంగ్రెస్ కాననభ్యులకు, పంపించారు- గ్రామసీమ జనానికి ఓటుపెట్టె, పోలింగ్ స్టేషన్ ఓటుచేయు పద్ధతులను గురించి తెలియజేయుట అవసరమన్న విషయం శాస్త్రిగారి నర్కొన్నవారులో విశదీకరింపబడింది ఆదరణరీత్యా కొన్ని పాఠాలను నిరక్షరాస్యులకుబోధించాల్సి ఉంటుందని ఆయనఅన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆయా రాష్ట్రాలలో నియమింపబడిన ప్రతినిధులపేర్ల జాబితాను సరిచేసినదని శ్రీ శాస్త్రిగారు ఉద్ఘాటించారు- కేంద్ర ఎన్నికల సంఘం పక్షాన నియమింపబడిన ఈ ప్రతినిధులు ప్రాంతీయ ఎన్నికల కమిటీ సహాయం తీసుకొని ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అట్టి అభ్యర్థులు ఏయే కాన్‌స్టిట్యూయెన్సీనుండి పోటీ చేస్తున్నారోనన్న వివరాలను కూడ జాబితాలో లిఖింపవలసి ఉంటుంది.

కొన్ని రాష్ట్రాలకు నియమింపబడిన ప్రతినిధులపేర్లు యింతకు పూర్వమే తెలియజేయబడినవి.

ఆంధ్ర- హైదరాబాదు రాష్ట్రాలకు తెలిసిన వివరింపబడిన వారిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించినది.

(1) శ్రీ జి. ఆర్. దేవగిరికర్ (2) శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ (3) శ్రీ పి. గోవిందమీనన్.

బిహార్:- (1) శ్రీ మురార్జీ దేశాయి (2) శ్రీ కె- సి- రెడ్డి, (3) శ్రీ జయనారాయణ్ వ్యాస్.

గుజరాత్:- (1) శ్రీ కె. కామరాజ్ (2) డా॥ బి. వి. కేస్కార్ (3) జాచ్. సి- దానప్ప.

వింధ్యప్రదేశ్:- (1) డా॥ కృష్ణ సిన్హా (2) డా॥ సుశీలా నాయర్ (3) శ్రీ జి- హెచ్- దేశ్‌పాండే.

పంజాబ్, పెప్సూ:- (1) శ్రీగుల్జారీలాల్ నందా, (2) శ్రీ కాఖన్ సుల్ జైన్, (3) శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ (4) శ్రీ బి- సి- దేశాయి.

రాజస్థాన్, అజ్మీర్:- శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి (2) దేవకి నందన నారాయణ్ (3) బ్రిజ్‌కిశోర్ సిన్హా-

తమిళనాడ్:- శ్రీ బల్వంత రాయ్ మెహతా, (2) శ్రీ నబకృష్ణచౌధరీ, (3) శ్రీ యస్. ఆర్- వాసవదా.

ట్రావెన్‌కూర్- కొచ్చిన్, మలబార్:- (1) శ్రీయస్. కె-పాటిల్ (2) శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్, (3) శ్రీ కె- డి- మాలవ్యా, (4) శ్రీ మైథేల్ జాన్-

ఉత్తరప్రదేశ్:- (1) శ్రీ ఖందూభాయి దేశాయి, [2] శ్రీ కె పి- మాధవన్ నాయర్.

దక్షిణబెంగాల్:, [1] శ్రీ కె- పి, మాధవన్ నాయర్, [2] డా॥ శంకరదయాల్‌శర్మ-

హైద్రాబాద్ వ్యవసాయ దారుల ఋణవిమోచన చట్టం

హైద్రాబాదు, జూలై 10

హైద్రాబాద్ వ్యవసాయదారుల ఋణవిమోచన చట్టము 1956 కు భారతరాష్ట్రపతి ఆమోదము లభించినది.

జూలై 18 వ తేదీ సాయంత్రం 5 30 గంటలకు ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో రోటరీ క్లబ్ బోర్డు ఆఫ్ డైరక్టర్ల సమావేశం జరుగగలదు. రోటేరియన్ కె. వి. రావు తన జన్మదిన సందర్భంలో ఈ క్లబ్‌కధికి గాను 20 రూపాయల విరాళమిచ్చారు.

నవ్య సాహితీ సమితి

హయిద్రాబాదు, జూలై 10

నవ్యసాహితీ సమితి కార్యాలయంలో 8 వ తారీఖు సాయంత్రం రచయితల సమావేశం జరిగింది. శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు ఇనుకపల్లి దక్షిణామూర్తి, నంబూరి సుబ్బరాజు, సురమౌళి తమకథలు పఠించారు. శ్రీ గంగాధరం స్వీయ కవిత వినిపించారు. సభకు శ్రీయుతులు ఎ. ఆర్. కృష్ణ, శ్రీ పాద సోమేశ్వర్రావు, మంజు శ్రీ, వేమరాజు నరసింహారావు, తదితరసమితి సభ్యులు హాజరయ్యారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్
టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాద్, జూలై 10

బంగారం	99-8-0
ఆభరణ	96-8-0
నవరను	67-0-0
కాండి	100 మం॥ 170-0-0
బిల్లర	తే 13 1-11-6

ప్రకటన

సిద్దిపేట ఆర్ట్సుకాలేజి (మెదక్ జిల్లా)

సిద్దిపేట ఆర్ట్సుకళాశాలకు యీ దిగువ పదవులకై దరఖాస్తులు కోరబడుచున్నవి:

1. ఇంగ్లీషు లెక్చరర్ 1
2. ఎకనమిక్స్ „ 1
3. పొలిటికల్ సైన్సు „ 1
4. ఫిలాసఫీ „ 1
5. మాథమెటిక్స్ „ 1
6. హిస్టరీ „ 1
7. తెలుగు „ 1
8. హిందీ „ 1
9. జనరల్ సైన్సు „ 1

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది జూలై 20, 1956. హైద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్సు కాలేజీ కమిటీహాలులో జూలై 22 వ ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయి. మెదక్ జిల్లా, సిద్దిపేట ఆర్ట్సు కళాశాల సెక్రటరీ చిరునామాకు దరఖాస్తులు పంపాలి. ఉస్మానియా యూనివర్సిటీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

అమ్మకమునకు

శ్రీ భవానీ భట్